www.epaper.asthram.com

# సామాన్యుడి అస్త్రం

తెలుగు దినపత్రిక

ఆదివారం 28
డిసెంబర్ 2025

సంగారెడ్డి సంచిక : 175 సంపుటి : 1 పేజీలు : 8 వెల : రూ. 5/-

## ప్రయోగశాలలో అభివృద్ధి చేసే వజ్రాల వ్యాపారంలోకి టైటన్

ప్రయోగశాలలో అభివృద్ధి చేసే వజ్రాల వ్యాపార విభాగంలోకి టైటన్ కంపెనీ అడుగుపెట్టింది. 'బియోన్' బ్రాండుతో ఈ వ్యాపార కార్యకలాపాలు నిర్వహించనున్నట్లు పేర్కొంది. 'సహజ వజ్రాల తో పోలిస్తే, ధర తక్కువగా ఉండే ఈ తరహా వజ్రాలతో తయారైన ఆభరణాలకు గిరాకీ పెరుగుతోం ది. దీనిని దృష్టిలో ఉంచుకుని, ఈ నెల 29న ముంబయిలో బియోన్ బ్రాండుపై ప్రత్యేక విక్రయ కేంద్రాన్ని ప్రారంభిస్తున్నట్లు' స్టాక్ ఎక్స్ఛేంజీలకు టైటన్ తెలిపింది. ప్రయోగశాలల్లో అభివృద్ధి చేసిన వజ్రాలతో తయారైన పలు డిజైన్ల ఆభరణాలు ఈ విక్రయ కేంద్రంలో లభ్యమవుతాయని పేర్కొంది. మున్ముందు ముంబయి, దిల్లీల్లో మరిన్ని ఈ తరహా విక్రయ కేంద్రాలను ప్రారంభిస్తామని టైటన్ వివరించింది.

# కేబినెట్ విస్తరణపై సీఎం కసరత్తు



- కొత్త ఏడాదిలో కాబోయే మంత్రులు వీరేనా?
- కొత్త సంవత్సరంలో కొత్త కేబినెట్. ఎవరికి దక్కేనో ఛాన్స్?
- ఇదే ఇప్పుడు తెలంగాణ కాంగ్రెస్‌లో చర్చ
- ఖాళీగా ఉన్న బెర్త్‌లను భర్తీ చేసి.. ఫుల్ టీమ్‌తో సరికొత్త పాలనకు శ్రీకారం చుట్టేందుకు రేవంత్ కసరత్తు చేస్తున్నారు
- ఇంతకీ.. కేబినెట్‌లో ఎవరికి చోటు దక్కబోతోంది?
- పదవులు ఆశించి భంగపడ్డ వారికి పార్టీ ఎలాంటి న్యాయం చేయబోతోంది?
- డిప్యూటీ స్పీకర్‌గా రామచంద్రనాయక్

హైదరాబాద్

తెలంగాణ సీఎం రేవంత్ మరోసారి ఢిల్లీ బాటపట్టారు. శనివారం జరగబోయే అచిఅ సమావేశంలో పాల్గొనబోతున్నారాయన. ఆ తర్వాత పార్టీ పెద్దలతో రేవంత్ భేటీ అవుతారు. ఫుల్ కేబినెట్ కూర్పు కోసం అధిష్టానంతో రేవంత్ చర్చలు జరుపుతారని పార్టీలో జోరుగా ప్రచారం జరుగుతోంది. జనవరి 1 తర్వాత.. విస్తరణ ఉంటుందనే ప్రచారం కూడా ఉంది. ఇద్దరికి మాత్రమే అవకాశం రేవంత్ కేబినెట్‌లో ప్రస్తుతం ఇద్దరికి మాత్రమే ఖాళీ ఉంది. ఆ రెండు బెర్త్‌ల కోసం పలువురు కీలక నేతలు పోటీ పడుతున్నారు. ముఖ్యంగా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పేర్లు వినిపిస్తున్నాయి. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కోటాలో మంత్రి పదవి ఆశిస్తున్నారు మల్‌రెడ్డి రంగారెడ్డి. పార్టీ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షితో పాటు పీసీసీ చీఫ్ గతంలోనే హామీ ఇచ్చారని చెప్తున్నారాయన. గత విస్తరణ - మిగతా3లో



## మరో దేశవ్యాప్త ప్రజా ఉద్యమానికి రెడీ

- సీడబ్ల్యూసీలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే
- ఎంజీఎన్ఆర్ఈజీఏ రద్దుతో కోట్లాది పేదలకు ఉపాధి కరువు
- పథకాన్ని రద్దు చేయడం(పేరు మార్చడం)మహాత్మా గాంధీకి అవమానమే
- యూపీఏ హయాంలో.. దళితులు, ఆదివాసీలు, మహిళలకు భరోసా ఇచ్చిన పథకం
- అలాంటి పథకాన్ని ఎలాంటి అధ్యయనం లేకుండా రద్దు చేశారు

# పంచాయతీ ఎన్నికలు క్వార్టర్ ఫైనల్ మాత్రమే

- ఇంకా సెమీ ఫైనల్, ఫైనల్ ఉన్నయ్ : కేటీఆర్
- పంచాయతీల నిధులు ఎవని అత్త సొమ్ము కాదు
- 'బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రావాలె, కేసీఆర్ మళ్లీ సీఎం కావాలె' అన్నది మనందరి కోరిక, ఈ రాష్ట్ర ప్రజల అందరి కోరిక
- కార్యకర్తలు ఒక్కొక్కరు ఒక్కో కేసీఆర్‌లా అద్భుతంగా కొట్లాడిండ్రు
- దేశంలో ఎక్కడా లేని విధంగా పల్లెలను తీర్చిదిద్దుకున్నం



మహబూబాబాద్

రాష్ట్రంలో ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికలు క్వార్టర్ ఫైనల్ మాత్రమేనని, సెమీ ఫైనల్, ఫైనల్ పోటీలు ముందుముందు ఉన్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. సెమీ ఫైనల్, ఫైనల్‌లో కూడా అద్భుత ఫలితాలు సాధించాలని సూచించారు. మహబూబాబాద్‌లో సర్పంచ్‌లో సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. 'బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రావాలె, కేసీఆర్ మళ్లీ సీఎం కావాలె' అన్నది మనందరి - మిగతా3లో



## ఉపాధి హామీ పేదల పని హక్కు

- జనవరి 5 నుంచి 'ఎంజీఎన్‌రేగా బచావో అభియాన్' నిరసనలు
- ఉపాధి హామీ పథకం రద్దు పేద ప్రజలపై దాడి అని అభివర్ణించిన రాహుల్ గాంధీ
- కేంద్రం ఏకపక్ష నిర్ణయాలపై కాంగ్రెస్ పోరాడుతూనే ఉంటుందని వ్యాఖ్య
- మన దేశంలో పాలన వన్ మ్యాన్ షోగా మారిపోయింది

# మూడు కార్పొరేషన్‌లుగా మహా నగరం

## రాష్ట్రానికే మణిహారం

- జీహెచ్ఎంసీ పాలకమండలి గడువు పూర్తయ్యాక విభజన
- జోన్లు, సర్కిళ్ల పునర్ వ్యవస్థీకరణ చేపట్టిన సర్కారు
- మూసీకి దక్షిణం వైపున 4, ఉత్తరాన 8 మున్సిపల్ జోన్లు
- నాలుగు జోన్లకో కార్పొరేషన్
- పాలకమండలి గడువు పూర్తయ్యాకే




హైదరాబాద్

బృహత్ నగరం తాత్కాలికమే. రెండు వేల చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంతో ఏర్పాటైన విశాల నగరం హైదరాబాద్. త్వరలోనే మూడు భాగాలుగా ఏర్పాటు కానుంది. గ్రేటర్ హైదరాబాద్ పాలక మండలి గడువు పూర్తయ్యాక ఈ విభజన ప్రక్రియ ప్రారంభమవుతుంది. ఆ విషయాన్ని దృష్టిలో ఉంచుకునే రాష్ట్ర ప్రభుత్వం జోన్లు, సర్కిళ్ల పునర్ వ్యవస్థీకరణ ప్రక్రియ చేపట్టింది. మూసీ నదికి దక్షిణం వైపున నాలుగు జోన్లు, ఉత్తరాన 8 జోన్లను ఏర్పాటు చేసింది. బాహ్య వలయ రహదారి (ఓఆర్ఆర్) వరకు ఉన్న ప్రాంతాలన్నింటినీ కలిపి రాష్ట్ర ప్రభుత్వం టీసీయూఆర్ (తెలంగాణ అర్బన్ కోర్ రీజియన్)గా అభివర్ణించింది. రాజధానిలో పట్టణీకరణ శరవేగంగా జరుగుతున్నందున అన్ని ప్రాంతాలను ఒకే గొడుగు కిందకు తీసుకొచ్చి ప్రణాళికాబద్ధమైన అభివృద్ధిని సాధించాలని సీఎం రేవంత్‌రెడ్డి లక్ష్యంగా పెట్టుకున్నారు. మూసీకి దక్షిణాన ఉన్న నాలుగు జోన్ల వరకు జీహెచ్ఎంసీని పరిమితం చేసి, ఉత్తరం వైపున భాగాన్ని రెండు మహానగరపాలక సంస్థలుగా ఏర్పాటు చేసే ఉద్దేశం ఉన్నట్లు - మిగతా3లో



## డ్రగ్స్ కేసులో సెలబ్రిటీల పేర్లు బయటకొచ్చాయి

- 2017లోని ఆధారాలు ఏమయ్యాయి?
- "డ్రగ్స్" కేసుపై బాంబు పేల్చిన బండి సంజయ్
- పండుగలప్పుడే డ్రగ్స్ కేసులు నమోదు చేస్తారా?
- అకున్ సబర్వాల్ ఆధ్వర్యంలో నాటి డ్రగ్స్ కేసు విచారణ ఏమైంది?
- కేసీఆర్ కుటుంబ సభ్యులకు సైతం తమతోపాటు డ్రగ్స్ తీసుకున్నారని నిందితులు వాంగ్మూలమిచ్చారు
- నిందితుల వాంగ్మూలంతోపాటు ఆడియో, వీడియోలను రికార్డు చేసింది
- కుటుంబ సభ్యుల భవిష్యత్తు నాశనమవుతుందనే భయంతో కేసీఆర్ ప్రభుత్వం ఆ కేసును నీరుగార్చింది

హైదరాబాద్

'పండుగలు, నూతన సంవత్సరం వేడుకల సమయంలోనే డ్రగ్స్ కేసుల నమోదుకు పరిమితం అవుతున్నారే తప్ప రాష్ట్ర పభుత్వం సీరియస్ గా వ్యవహరించడం లేదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం - మిగతా3లో




## రవాణా టెక్నాలజీలో చైనా సంచలనం!

- రెండు సెకన్లలో 700 కి.మీ. వేగం...
- మాగ్లెవ్ టెక్నాలజీలో చైనా సరికొత్త ప్రపంచ రికార్డులు
- కేవలం రెండు సెకన్లలో గంటకు 700 కి.మీ వేగం అందుకున్న రైలు
- మరో ప్రయోగంలో గంటకు 800 కి.మీ వేగంతో దూసుకెళ్లిన మోడల్
- నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ డిఫెన్స్ టెక్నాలజీ ఆధ్వర్యంలో పరీక్షలు
- హైపర్‌లూప్, ఏరోస్పేస్ రంగాల్లో ఈ టెక్నాలజీ వినియోగంపై దృష్టి
- జపాన్ పేరిట ఉన్న పాత రికార్డులను అధిగమించిన చైనా

# పాకిస్థాన్ చరిత్రలోనే అతిపెద్ద మేధో వలస

- దేశాన్ని భారీగా వీడుతున్న వైద్య, ఇంజినీరింగ్, ఫైనాన్స్ నిపుణులు!
- నానాటికీ కుదేలవుతున్న పాకిస్థాన్ ఆర్థిక వ్యవస్థ
- భవిష్యత్తుపై నమ్మకం కోల్పోతున్న విద్యావంతులు
- 2,144 శాతం పెరిగిన నర్సుల వలస
- ఇది 'బ్రెయిన్ డ్రెయిన్' కాదన్న ఆర్మీ చీఫ్ పై ప్రజల ఆగ్రహం
- రాజకీయ వ్యవస్థను సరిచేయాలన్న మాజీ సెనేటర్ ముస్తఫా



# మరో దేశవ్యాప్త ప్రజా ఉద్యమానికి రెడీ

**ఢిల్లీ:** ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నేతృత్వంలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ(అచిఅ) సమావేశం జరిగింది. పార్టీ ప్రధాన కార్యాలయం ఇందిరా భవన్‌లో జరుగుతున్న ఈ భేటీకి సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్, జైరాం రమేష్, దిగ్విజయ్ సింగ్, ఇతర సీనియర్‌లు.. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల సీఎంలు హాజరయ్యారు. జాతీయ ఉపాధి హామీ పథకం పేరును వీబీ జీ రామ్ జీ మార్చడంపై కాంగ్రెస్ అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్న సంగతి తెలిసిందే. మహాత్మా గాంధీ పేరును బీజేపీ ప్రభుత్వం తుడిచి వేసే ప్రయత్నం చేస్తుందని మండిపడుతోంది. ఈ నేపథ్యంలో.. ఈ అంశంపైనే దేశవ్యాప్త పోరాటాలు చేయాలని నిర్ణయించింది. ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే మాట్లాడుతూ.. ఎంజీఎన్ఆర్ఈజీఏ రద్దుతో కోట్లాది పేదలకు ఉపాధి కరువు. పథకాన్ని రద్దు చేయడం(పేరు మార్చడం)మహాత్మా గాంధీకి అవమానమే. యూపీఏ హయాంలో.. దళితులు, ఆదివాసీలు, మహిళలకు భరోసా ఇచ్చిన పథకం. అలాంటి పథకాన్ని ఎలాంటి అధ్యయనం లేకుండా రద్దు చేశారు. హయాంలో అమలైన హక్కులను కావాలనే కూల్చేస్తున్నారు. పని హక్కు మీద మోదీ సర్కార్ చేస్తున్న క్రూర దాడి ఇది. పేదల కంటే కార్పొరేట్ల లాభాలే కేంద్ర ప్రభుత్వానికి ముఖ్యం. మూడు నల్ల వ్యవసాయ చట్టాల తరహాలోనే. .. ఎంజీఎన్ఆర్ఈజీఏ ఓఉఔఖీఇఉంపై దేశవ్యాప్త పోరాటం అవసరం. కాంగ్రెస్ ప్రజా ఉద్యమానికి సిద్ధం. ఇందుకు సంబంధించి కార్యాచరణ



ప్రణాళిక సిద్ధం” అని ప్రకటించారాయన. అలాగే..
ఈడీ, ఐటీ, సీబీఐలాంటి దర్యాప్తు సంస్థలను కేంద్రం దుర్వినియోగం చేస్తోంది. ఎస్ఐఆర్ పేరుతో ఓటర్ల హక్కులపై కుట్ర జరుగుతోంది. దళితులు, ఆదివాసీలు, మైనారిటీల పేర్లు తొలగించొద్దు. నేషనల్ హెరాల్డ్ కేసులో న్యాయ పోరాటం కొనసాగుతోంది. బంగ్లాదేశ్‌లో హిందూ మైనారిటీలపై దాడులు కాంగ్రెస్ పార్టీ ఖండిస్తోంది. అలాగే.. దేశంలో సామరస్యం దెబ్బతీసే ప్రయత్నాలపై ఆందోళన వ్యక్తం చేస్తున్నాం అని ఖర్గే పేర్కొన్నారు. కాంగ్రెస్ 'సంస్థా శ్రీజన్ అభియాన్' కొనసాగుతోంది. ఇప్పటికే 500 జిల్లాల్లో జిల్లా అధ్యక్షుల నియామకం పూర్తి అయ్యింది. బూత్ స్థాయి వరకూ పార్టీ బలోపేతం చేస్తాం. 2026లో జరగబోయే ఎన్నికలకు కాంగ్రెస్ సిద్ధంగా ఉంది అని ఖర్గే అన్నారు.

### థరూర్ పరుగు.. నమస్తే

చాలాకాలంగా కాంగ్రెస్ కీలక సమావేశాలకు సైతం దూరంగా ఉంటూ.. హట్ టాపిక్‌గా మారిన తిరువనంతపురం ఎంపీ శశిథరూర్ ఎట్టకేలకు ఇవాళ సీడబ్ల్యూసీ భేటీకి హాజరయ్యారు. ఆ సమయంలో మీడియా కెమెరాలు ఆయన వైపే తిప్పాయి. దీంతో ఆయన వేగంగా పరిగెత్తుకుంటూ డోర్ దాకా వెళ్లారు. అక్కడ నుంచి అందరి చూస్తూ నమస్కారం చేసి లోపలకు వెళ్లిపోయారు. అంతకు ముందు.. ఇందిరా భవన్ ప్రాంగణంలో కనిపించిన ప్రతీ ఒక్కరికీ షేక్‌హ్యాండ్ ఇస్తూ చిరునవ్వుతో పలకరించారాయన. గత కొంతకాలంగా పార్టీ వ్యతిరేక లైన్ అంశాలపై మాట్లాడుతున్న ఆయన.. పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో భాగంగా రాహుల్ గాంధీ అధ్యక్షతన జరిగిన కీలక భేటీ సహా మూడు సమావేశాలకు డుమ్మా కొట్టిన సంగతి తెలిసిందే. అయితే రష్యా అధ్యక్షుడు పుతిన్ గౌరవార్థం కేంద్రం రాష్ట్రపతి భవన్‌లో ఇచ్చిన విందులో థరూర్ పాల్గొని కాంగ్రెస్ సీనియర్లతోనే విమర్శలు ఎదుర్కొన్నారు.

### సోనియా, రాహుల్‌తో రేవంత్ భేటీ

ఇటు తెలంగాణ నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి దామోదర రాజనర్సింహ, అటు ఏపీ నుంచి సీడబ్ల్యూసీ సభ్యులు రఘువీరారెడ్డి, గిడుగు రుద్రరాజులు హాజరయ్యారు. సీడబ్ల్యూసీ సమావేశానికి ముందు సోనియా గాంధీ, రాహుల్ గాంధీతో రేవంత్ కాసేపు ప్రత్యేకంగా భేటీ అయ్యారు.

# రవాణా టెక్నాలజీలో చైనా సంచలనం!

రవాణా టెక్నాలజీలో చైనా మరోసారి ప్రపంచాన్ని నివ్వెరపరిచింది. అత్యంత వేగవంతమైన మాగ్నెటిక్ లెవిటేషన్ (మాగ్లెవ్) రైళ్ల ప్రయోగాల్లో సరికొత్త ప్రపంచ రికార్డులను నెలకొల్పింది. కేవలం రెండు సెకన్ల వ్యవధిలోనే గంటకు 700 కిలోమీటర్ల వేగాన్ని అందుకుని ఒక రికార్డు సృష్టించగా, మరో ప్రయోగంలో గంటకు 800 కిలోమీటర్ల వేగాన్ని నమోదు చేసి చరిత్ర సృష్టించింది. ఈ విజయాలతో హై-స్పీడ్ రవాణా రంగంలో చైనా తన ఆధిపత్యాన్ని మరోసారి చాటుకుంది. చైనా నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ డిఫెన్స్ టెక్నాలజీ (ఔజఊ) పరిశోధకులు ఈ అద్భుత విజయాన్ని సాధించారు. సుమారు ఒక టన్ను బరువున్న సూపర్ కండక్టింగ్ ఎలక్ట్రిక్ మాగ్లెవ్ టెస్ట్ వాహనాన్ని 400 మీటర్ల పొడవైన ట్రాక్‌పై పరీక్షించారు. ఈ ప్రయోగంలో వాహనం కేవలం రెండు సెకన్లలోనే గంటకు 700 కిలోమీటర్ల వేగాన్ని అందుకొని, అంతే సురక్షితంగా ఆగింది. అతివేగవంతమైన ఎలక్ట్రోమాగ్నెటిక్ ప్రొపల్షన్, సస్పెన్షన్ గైడెన్స్, హై-ఫీల్డ్ సూపర్ కండక్టింగ్ మాగ్నెట్స్ వంటి కీలక సాంకేతిక సవాళ్లను అధిగమించినట్లు చైనా అధికారిక మీడియా సంస్థ సీసీటీవీ తన కథనంలో పేర్కొంది. ఇదిలా ఉండగా, వుహాన్‌లోని ఈస్ట్ లేక్ లేబొరేటరీ కూడా మరో ప్రపంచ రికార్డును ప్రకటించింది. గత నవంబర్ 24న నిర్వహించిన ఈ పరీక్ష వివరాలను తాజాగా వెల్లడించింది. ఈ ప్రయోగంలో 1,110 కిలోల బరువున్న హై-స్పీడ్ రైల్ మోడల్‌ను 5.3 సెకన్లలో గంటకు 800 కిలోమీటర్ల వేగానికి చేర్చినట్లు తెలిపింది. భవిష్యత్ హై-స్పీడ్ రవాణా వ్యవస్థలకు భద్రతా ప్రమాణాలను నిర్ధారించడంలో ఈ ప్రయోగం పునాదిగా నిలుస్తుందని ల్యాబ్ ఒక ప్రకటనలో తెలిపింది.




### జపాన్ రికార్డు బద్దలు

చైనా ఈ కొత్త రికార్డులతో.... 2015లో జపాన్ నెలకొల్పిన రికార్డును అధిగమించినట్లయింది. అప్పట్లో జపాన్‌కు చెందిన ఎల్0 సిరీస్ మాగ్లెవ్ రైలు సిబ్బందితో కలిసి గంటకు 603 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించి ప్రపంచ రికార్డు సృష్టించింది. తాజా ప్రయోగాలు సిబ్బంది లేకుండా జరిపినప్పటికీ, వేగం విషయంలో జపాన్‌ను చైనా అధిగమించింది. ఈ ఏడాది ఫిబ్రవరిలోనే చైనా ఏరోస్పేస్ సైన్స్ అండ్ ఇండస్ట్రీ కార్పొరేషన్ (అయాఎఅ) తమ 'టి-ఫ్లైట్' ట్రైన్‌ను వాక్యూమ్ ట్యూబ్‌లో గంటకు 623 కిలోమీటర్ల వేగంతో పరీక్షించడం గమనార్హం.

### భవిష్యత్ లక్ష్యాలు

ఈ ప్రయోగాలు కేవలం రైళ్ల వేగానికి మాత్రమే పరిమితం కాదని నిపుణులు భావిస్తున్నారు. వాక్యూమ్-పైప్‌లైన్ రవాణా (హైపర్‌లూప్) వ్యవస్థల అభివృద్ధికి, అలాగే ఏరోస్పేస్ రంగంలో ఉపగ్రహాలను ప్రయోగించడానికి ఈ టెక్నాలజీని ఉపయోగించే అవకాశాలను చైనా అన్వేషిస్తోంది. అయాఎఅ చేపట్టిన టి-ఫ్లైట్ ప్రాజెక్టులో భాగంగా ప్రస్తుతం ఉన్న 2 కిలోమీటర్ల ట్రాక్‌ను 60 కిలోమీటర్లకు పెంచి, గంటకు 1,000 కిలోమీటర్ల వేగాన్ని అందుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అయితే, ఈ రికార్డులకు సంబంధించిన ప్రకటనలు చైనా ప్రభుత్వ అనుబంధ మీడియా సంస్థల ద్వారా వెలువడ్డాయని, స్వతంత్ర సంస్థల నుంచి ఇంకా ధృవీకరణ రావాల్సి ఉందని అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొంటున్నాయి.

# పాకిస్థాన్ చరిత్రలోనే అతిపెద్ద మేధో వలస

దాయాది దేశం పాకిస్థాన్ తన చరిత్రలోనే అతిపెద్ద మేధో వలసను ఎదుర్కొంటోంది. దేశంలో కుదేలవుతున్న ఆర్థిక పరిస్థితులు, రాజకీయ అస్థిరత, భవిష్యత్తుపై నమ్మకం కోల్పోవడం వల్ల చదువుకున్న యువత భారీ సంఖ్యలో దేశాన్ని విడిచిపెడుతోంది. గత రెండేళ్లలోనే వేల సంఖ్యలో డాక్టర్లు, ఇంజినీర్లు, అకౌంటెంట్లు పాకిస్థాన్‌ను వదిలి విదేశాలకు వెళ్లిపోయారు. తాజాగా వెలుగులోకి వచ్చిన ప్రభుత్వ నివేదిక ఈ పరిస్థితి ఎంత ప్రమాదకరంగా మారిందో స్పష్టంగా చూపిస్తోంది. ఆ నివేదిక ప్రకారం గత 24 నెలల్లో పాకిస్థాన్ నుంచి సుమారు 5వేల మంది డాక్టర్లు, 11 వేల మంది ఇంజినీర్లు, 13 వేల మంది అకౌంటెంట్లు ఇతర దేశాలకు వలస వెళ్లారు. ఇది కేవలం గణాంకాల పరమైన నష్టం మాత్రమే కాదు... దేశ భవిష్యత్తును నడిపించాల్సిన మేధస్సు బయటకు వెళ్లిపోతున్న దారుణ స్థితికి ప్రతీక. ఈ వలసతో ముఖ్యంగా ఆరోగ్య, ఇంజినీరింగ్, ఫైనాన్స్ వంటి కీలక రంగాలు తీవ్రంగా దెబ్బతింటున్నాయి. ఈ పరిస్థితిపై పాకిస్థాన్ ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్‌పై విమర్శల వర్షం కురుస్తోంది. ఇటీవల ఆయన ఈ భారీ వలసను “బ్రెయిన్ డ్రెయిన్ కాదు, బ్రెయిన్ గైన్” అంటూ సమర్థించేందుకు ప్రయత్నించారు. కానీ వాస్తవ గణాంకాలు మాత్రం ఆయన వ్యాఖ్యలకు పూర్తిగా విరుద్ధంగా ఉన్నాయి. చదువుకున్న యువత దేశంలో అవకాశాలు లేక బయటకు వెళ్లిపోతుంటే, దాన్ని 'లాభం'గా చెప్పడం ప్రజలను మరింత ఆగ్రహానికి గురి చేస్తోంది. ఈ అంశాన్ని మాజీ సెనేటర్ ముస్తఫా నవాజ్ ఖోఖర్ బహిరంగంగా ప్రస్తావించారు. రాజకీయ వ్యవస్థను సరిచేయకపోతే ఆర్థిక వ్యవస్థ నిలదొక్కుకోదని ఆయన హెచ్చరించారు. ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద ఫ్రీలాన్సింగ్ హబ్‌గా గుర్తింపు పొందిన పాకిస్థాన్... తరచూ జరిగే ఇంటర్నెట్ షట్‌డౌన్‌ల వల్ల ఏకంగా 1.62 బిలియన్ డాలర్ల నష్టాన్ని చవిచూసిందని తెలిపారు. దీని కారణంగా దాదాపు 23.7 లక్షల ఫ్రీలాన్సింగ్ ఉద్యోగాలు ప్రమాదంలో పడ్డాయని ఆయన పేర్కొన్నారు. పాకిస్థాన్ బ్యూరో ఆఫ్ ఇమిగ్రేషన్ అండ్ ఓవర్సీస్ ఎంప్లాయ్‌మెంట్ విడుదల చేసిన తాజా డేటా ఈ పరిస్థితిని మరింత ఆందోళనకరంగా చూపిస్తోంది. 2024లో 7,27,381 మంది విదేశీ ఉద్యోగాల కోసం నమోదు చేసుకోగా... ఈ ఏడాది నవంబర్ నాటికే 6,87,246 మంది ఇప్పటికే రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఒకప్పుడు గల్ఫ్ దేశాలకు కూలీ పనుల కోసం వెళ్లే వారు ఎక్కువగా ఉండేవారు. కానీ ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారింది. డిగ్రీలు, వృత్తి నైపుణ్యాలు ఉన్న వైట్ కాలర్ ఉద్యోగులు కూడా పెద్ద సంఖ్యలో దేశాన్ని వదిలి వెళ్లిపోతున్నారు. ఇందులో అత్యంత ఆందోళన కలిగించే అంశం ఆరోగ్య రంగం. డాక్టర్లతో పాటు నర్సుల వలస కూడా ప్రమాదకర స్థాయికి చేరింది. 2011 నుంచి 2024 మధ్య కాలంలో నర్సుల వలస ఏకంగా 2,144 శాతం పెరిగినట్లు నివేదికలు చెబుతున్నాయి. ఈ ఏడాది కూడా అదే ధోరణి కొనసాగుతోంది. దీని ప్రభావం పాకిస్థాన్ ఆరోగ్య వ్యవస్థపై తీవ్రంగా పడనుంది. చదువుకున్న వర్గం దేశం విడిచిపెడుతుండటంతో షెహబాజ్ షరీఫ్ ప్రభుత్వం అప్రమత్తమైంది. విమానాశ్రయాల్లో నియంత్రణలను కఠినతరం చేసింది. 2025లో ఇప్పటివరకు 66,154 మంది ప్రయాణికులను వివిధ కారణాలతో విమానాశ్రయాల్లోనే నిలిపివేసినట్లు తెలుస్తోంది. మొత్తానికి పాకిస్థాన్ ఎదుర్కొంటున్న ఈ మేధో వలస కేవలం తాత్కాలిక సమస్య కాదు. ఇది దేశ ఆర్థిక వ్యవస్థ, ఆరోగ్య సేవలు, సాంకేతిక పురోగతిపై దీర్ఘకాల ప్రభావం చూపించే ప్రమాదం ఉంది. పరిస్థితిని సరిచేయాలంటే రాజకీయ స్థిరత్వం, ఆర్థిక సంస్కరణలు, యువతకు అవకాశాలు కల్పించడం అత్యవసరం. లేదంటే దేశం తన అత్యంత విలువైన సంపద అయిన మానవ వనరులను పూర్తిగా కోల్పోయే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.



### ఉపాధి హామీ పేదల పని హక్కు



ఉపాధి హామీ పథకం రద్దు పేద ప్రజలపై దాడి అని కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ అన్నారు. ఉపాధి హామీ పథకం రద్దుకు వ్యతిరేకంగా జనవరి 5 నుంచి 'ఎంజీనరేగా బచావో అభియాన్' పేరుతో దేశవ్యాప్తంగా నిరసనలు చేపట్టనున్నట్లు ఆయన వెల్లడించారు. ఢిల్లీలో కాంగ్రెస్ నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం రద్దు చేసి దాని స్థానంలో కొత్త చట్టాన్ని తీసుకురావడాన్ని తప్పుబట్టారు. ఉపాధి హామీ కేవలం పథకం కాదని, పేదల పని హక్కు అని ఆయన పేర్కొన్నారు. సంబంధిత మంత్రులను సంప్రదించకుండానే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సొంతగా ఈ నిర్ణయం తీసుకున్నారని ఆరోపించారు. మన దేశంలో పాలన వన్ మ్యాన్ షోగా మారిపోయిందని విమర్శించారు. నరేంద్ర మోదీ ఏది కోరుకుంటే దేశంలో అదే అమలవుతోందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ నియంతృత్వ చర్యలకు వ్యతిరేకంగా పోరాడటానికి ముందుకు రావాలని ప్రతిపక్ష నాయకులకు పిలుపునిచ్చారు. ఉపాధి హామీ ప్రపంచ ప్రఖ్యాతి పొందిన పథకమని, దీనిని ఎలా రద్దు చేస్తారని ప్రశ్నించారు. యువతకు ఉద్యోగాలు ఇవ్వడం లేదని, ఇప్పుడు గ్రామీణ పేదలకు కూడా ఉపాధి లేకుండా చేశారని ధ్వజమెత్తారు. ఏళ్ళుగా పేదలకు ఆర్థిక భరోసాను ఇచ్చిన, అన్నం పెట్టిన ఈ పథకాన్ని రద్దు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. కేంద్రం తీసుకుంటున్న ఏకపక్ష నిర్ణయాలపై కాంగ్రెస్ పోరాడుతూనే ఉంటుందని అన్నారు.

### 'జాబితా'లో భారీ ప్రక్షాళన.. రెండు కోట్లపై మాటే!



**లక్నో:** ఉత్తరప్రదేశ్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (సర్)ప్రక్రియ ముగిసింది. ఓటర్ల జాబితాలో పెను మార్పులు చోటుచేసుకున్నాయి. ఈ భారీ కసరత్తులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా సుమారు 2.89 కోట్ల మంది ఓటర్ల పేర్లను జాబితా నుండి తొలగించనున్నారు. దేశంలో అతిపెద్ద రాష్ట్రమైన యూపీలో మొత్తం ఓటర్లలో దాదాపు 18.7 శాతం మంది పేర్లు గల్లంతు కావడం ఇప్పుడు రాజకీయ వర్గాల్లో కలకలం సృష్టిస్తోంది. డిసెంబర్ 31న ఎన్నికల కమిషన్ అధికారికంగా ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రచురించనున్నది. ఈ భారీ కసరత్తుకు సంబంధించి అధికారులు గణాంకాలను వెల్లడించారు. తొలగించిన పేర్లలో దాదాపు 1.25 కోట్ల మంది ఓటర్లు శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వలస వెళ్లినట్లు బూత్ లెవల్ అధికారులు గుర్తించారు. అలాగే సుమారు 45.95 లక్షల మంది ఓటర్లు మరణించగా, 23.59 లక్షల మంది పేర్లు రెట్టింపు (డూప్లికేట్) అయినట్లు నిర్ధారించారు. మిగిలిన వారిలో సుమారు 84 లక్షల మంది ఓటర్లు క్షేత్రస్థాయిలో అందుబాటులో లేకపోవడం (మిస్సింగ్) గమనార్హం. ముఖ్యంగా రాజధాని లక్నోలోనే ఏకంగా 12 లక్షల మంది ఓటర్ల పేర్లు గల్లంతైనట్లు సమాచారం. ఈ పరిణామాల నేపథ్యంలో అటు అధికార యంత్రాంగం, ఇటు రాజకీయ పార్టీలు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నాయి. ఎన్నికల పారదర్శకత కోసమే ఈ చర్యలు చేపట్టామని అధికారులు చెబుతుండగా, క్షేత్రస్థాయిలో అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించకుండా చూడాలని పౌర సంఘాలు కోరుతున్నాయి. లక్నో పరిధిలోని మలిహాబాద్, మోహన్‌లాల్‌గంజ్ తదితర నియోజకవర్గాల్లో 83 శాతం మంది దరఖాస్తులు సమర్పించగా, లక్నో కంటోన్మెంట్ వంటి పట్టణ ప్రాంతాల్లో ఈ శాతం తక్కువగా ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. చట్టబద్ధంగా అభ్యంతరాలు వ్యక్తం చేసేందుకు ఎన్నికల సంఘం తగిన సమయాన్ని కేటాయించింది. ప్రస్తుతం ఈ ప్రక్రియ ముగింపు దశకు చేరుకుంది. డిసెంబర్ 31న ప్రకటించనున్న ముసాయిదా జాబితాపై అభ్యంతరాలు లేదా సవరణలు ఉంటే 2026, జనవరి 30లోపు ఓటర్లు ఫిర్యాదు చేయవచ్చు. తుది ఓటర్ల జాబితాను 2026, ఫిబ్రవరి 28న అధికారికంగా వెల్లడించనున్నారు. ఈ భారీ మార్పులు 2027లో జరిగే యూపీ అసెంబ్లీ ఎన్నికల్లో ఏమేరకు ప్రభావితం చేస్తాయనేది ఆసక్తి రేకెత్తిస్తోంది.

### కర్ణాటకలో 200కు పైగా ఇళ్లు కూల్చివేత.. నిరాశ్రయులైన 400 ముస్లిం కుటుంబాలు



**బెంగళూరు:** కర్ణాటకలో 200కుపైగా ఇళ్లను అధికారులు కూల్చివేశారు. దీంతో సుమారు 400 ముస్లిం కుటుంబాలు నిరాశ్రయులయ్యారు. ఉత్తరాది రాష్ట్రాల బుల్డోజర్ చర్యను ఇక్కడ అమలు చేయడంపై విమర్శలు వెల్లువెత్తాయి. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు మండిపడ్డాయి. డిసెంబర్ 22న తెల్లవారుజామున 4 గంటల సమయంలో బెంగళూరు శివారు కోగిలు గ్రామంలోని ఫకీర్ కాలనీ, వాసిం లేఅవుట్‌లోని సుమారు 200కు పైగా ఇళ్లను అధికారులు కూల్చివేశారు. బెంగళూరు సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్ నిర్వహించిన ఈ డ్రైవ్‌లో నాలుగు జేసీబీలు వినియోగించారు. 150 మందికి పైగా పోలీసు సిబ్బందిని మోహరించారు. ఉర్దూ ప్రభుత్వ స్కూల్‌కు ఆనుకుని ఉన్న సరస్సు ప్రాంతంలోని ప్రభుత్వ భూమిలో అక్రమంగా ఇళ్లు నిర్మించుకున్నారని కర్ణాటక ప్రభుత్వం ఆరోపించింది. ఐదు ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొంది. కాగా, వందల సంఖ్యలో ఇళ్లను కూల్చివేయడంతో సుమారు 400కు పైగా కుటుంబాలు నిరాశ్రయులయ్యాయి. వీరిలో ఎక్కువగా ముస్లిం కుటుంబాలే ఉన్నాయి. తమకు ముందస్తు నోటీసు అందలేదని, పోలీసులు బలవంతంగా తమను ఖాళీ చేయించి ఇళ్లను కూల్చివేశారని నివాసితులు ఆరోపించారు. తీవ్ర చలికాలంలో వృద్ధులు, పిల్లలతో పాటు వందలాది మంది తాత్కాలిక గుడారాల కింద తలదాచుకుంటున్నట్లు వాపోయారు. మరోవైపు ఇళ్ల కూల్చివేతల నేపథ్యంలో కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు వెల్లువెత్తాయి. ఉత్తరాది రాష్ట్రాల్లో అమలు చేస్తున్న బుల్డోజర్ రాజ్యాన్ని ఇక్కడ అమలు చేస్తున్నారని వామపక్ష పార్టీలు మండిపడ్డాయి. కేరళ సీఎం పినరయి విజయన్ దీనిపై సీరియస్‌గా స్పందించారు. కాంగ్రెస్ పార్టీ 'మైనారిటీ వ్యతిరేక' రాజకీయాలకు పాల్పడుతున్నదని ఆయన విమర్శించారు.

# పంచాయతీ ఎన్నికలు క్వార్టర్ ఫైనల్ మాత్రమే

-మొదటిపేజీ తరువాయి

కోరిక, ఈ రాష్ట్ర ప్రజల అందరి కోరిక అని చెప్పారు. కేటీఆర్ ఏమన్నారో ఆయన మాటల్లో.. 'పంచాయతీ ఎన్నికలు క్వార్టర్ ఫైనల్ మాత్రమే. ఆ తర్వాత సెమీ ఫైనల్ ఉన్నది. ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికలే సెమీఫైనల్. ఆ తర్వాత 2028 అసెంబ్లీ ఎన్నికలు ఫైనల్. ఈ అన్ని దశల్లో అద్భుత ఫలితాలు సాధిస్తూ ఫైనల్‌లో విజయం సాధించాలె. మళ్లీ కేసీఆర్ గారు ముఖ్యమంత్రి కావాలన్నదే మనందరి కోరిక. ఈ రాష్ట్ర ప్రజల అందరి కోరిక. ఎందుకంటే పాడై పోయిన వ్యవసాయాన్ని బాగుచేసింది కేసీఆర్. రైతులకు రైతుబంధు ఇచ్చింది కేసీఆర్' అని గుర్తుచేశారు.

'ఆడపిల్లల పెళ్లిళ్ల కోసం కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పేరుతో లక్ష చొప్పున ఆర్థిక సాయం అందించింది కేసీఆర్. వ్యవసాయం కోసం 24 గంటల కరెంటు ఇచ్చింది కేసీఆర్. వెనుకబడ్డ మహబూబాబాద్‌ను జిల్లా కేంద్రం చేసింది కేసీఆర్. మహబూబాబాద్‌లో ఒక మెడికల్ కాలేజీని, ఒక నర్సింగ్ కాలేజీని, ఒక సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్‌ను పెట్టింది కేసీఆర్. అందుకే మల్లొక్కసారి కేసీఆర్ అధికారంలోకి రావాలె అంటున్న' అని కేటీఆర్ చెప్పారు.



### పంచాయతీల నిధులు ఎవని అత్త సొమ్ము కాదు : కేటీఆర్

గ్రామ పంచాయతీలకు ఫైనాన్స్ కమిషన్ ఇచ్చే నిధులు ఎవని అత్త సొమ్ము కాదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఇవాళ మహబూబాబాద్‌లో జరిగిన బీఆర్ఎస్ సర్పంచ్‌ల అభినందన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ తరఫున గెలిచిన సర్పంచ్‌లను అధికార పార్టీ ఎమ్మెల్యేలు ఇబ్బందులకు గురిచేసే ప్రయత్నం చేస్తారని చెప్పారు. మీ పంచాయతీకి నిధులు ఇవ్వం అని బెదిరిస్తారని, ఆ నిధులు ఎవని అబ్బ సొత్తో, అత్త సొమ్మో కాదని వ్యాఖ్యానించారు. కేటీఆర్ ప్రసంగిస్తూ.. 'మహబూబాబాద్‌లో మనం ఎన్ని పంచాయతీలు గెలిచినం అన్నది లెక్కగాదు. మనం నూట ముప్పయో.. నూటా నలభయో గెలిచినం. వాళు తొండిచేసి మనం గెలిచిన మరో పదో, ఇరవయో పంచాయతీలను లాక్కున్నరు. అయినా మనం బాధపడేది లేదు. భయపడేది లేదు. పంచాయతీ ఎన్నికల్లో గెలిచి వచ్చిన సర్పంచ్ సోదరులారా.. ఇప్పుడు మీ మీద ఒత్తిడి ఉంటది. మీ ఎమ్మెల్యే మీకు నిధులు ఇయ్యనంటడు. మీకు ఇందిరమ్మ ఇళ్లు ఇయ్యనంటడు. మిమ్మల్ని ఇబ్బంది పెడుతడు. కానీ నేను ఒక్కటే చెబుతున్నా.. మీమీ గ్రామ పంచాయతీలకు వచ్చే నిధులు ఎవరి అబ్బ సొత్తో, ఎవరి అత్త సొమ్మో కాదు. అది ప్రభుత్వ సొమ్ము' అని చెప్పారు.

'బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారం.. దేశంలో ఐదు అంచెల్లో ప్రభుత్వాలు ఉన్నాయి. పైన కేంద్ర ప్రభుత్వం ఉంటది. ఆ తర్వాత రాష్ట్ర స్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం ఉంటుంది. మూడో అంచెలో జిల్లా స్థాయిలో జిల్లాపరిషత్‌ల రూపంలో ప్రభుత్వాలు ఉంటయి. ఆ తర్వాత నాలుగో అంచెలో పల్లెల్లో మండల పరిషత్‌లు, పట్టణాల్లో మున్సిపాలిటీలు ఉంటయ్. ఐదో అంచెలో గ్రామస్థాయిలో పంచాయతీలు ఉంటయ్. రాష్ట్రానికి ముఖ్యమంత్రి ఎట్లనో గ్రామానికి సర్పంచ్ గూడా గట్లనే. గ్రామంలో మీదే పవర్. పంచాయతీకి వచ్చే నిధులను ఏ ఎమ్మెల్యే, ఏ ఎంపీ అడ్డుకోలేడు. అడ్డుకునే ప్రయత్నం చేసినా అది చెల్లదు. ఎందుకంటే అంబేద్కర్ రాసిన రాజ్యాంగం మీకు అండగా ఉంటది. అందులో నిధులు, విధుల గురించి స్పష్టంగా రాసి ఉన్నది' అని తెలిపారు. 'ఫైనాన్స్ కమిషన్ నుంచి మీ గ్రామానికి ఒక్క రూపాయి నిధులు విడుదలైతే అందులో 85 పైసలు నేరుగా మీ గ్రామానికి వస్తయ్. వాటిని ముఖ్యమంత్రిని, మంత్రిని, ఎమ్మెల్యేని అని ఏ గొట్టంగాడు కూడా అడ్డుకోలేడు. ఫైనాన్స్ కమిషన్ నుంచి విడుదలయ్యే నిధుల్లో 85 పైసలు గ్రామ పంచాయతీ ఖాతాకు, మరో 10 పైసలు మండల పరిషత్ ఖాతాకు, మిగతా 5 పైసలు జిల్లా పరిషత్ ఖాతా వస్తయ్. ఇవి ఫైనాన్స్ కమిషన్ రాజ్యాంగబద్ధంగా మీకిచ్చే పైసలు. బీఆర్ఎస్ హయాంలో ఫైనాన్స్ కమిషన్ నుంచి రూపాయి నిధులు వస్తే.. దానికి రాష్ట్ర ప్రభుత్వం పల్లెప్రగతి కార్యక్రమం కోసం మరో రూపాయి కలిపి ఇచ్చేది. ఆ నిధులతోనే పల్లెలను అద్భుతంగా తీర్చిదిద్దుకున్నం' అని కేటీఆర్ వెల్లడించారు.

'ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినంక రెండేళ్లలో పల్లెలు మాసిపోయినయ్. ట్యాంకర్లల్ల నీళ్లు పోసేటోడు లేడు. ట్రాక్టర్లలో డీజిల్ పోసెటోడు లేడు. కరెంటు బుగ్గపోతే పెట్టించేటోడు లేడు. పారిశుద్ధ్యం కూడా సక్కగ లేదు. అందుకే నేను బీఆర్ఎస్ తరఫున గెలిచిన సర్పంచ్‌లను కోరుతున్నా. మీ పని తీరు ఈ ముఖ్యమంత్రికి, మంత్రులకు సిగ్గొచ్చే విధంగా ఉండాలె. 'బీఆర్ఎస్ నేతలు గెలిచిన 4 వేల ఊళ్లు కళకళలాడుతున్నయ్.. మిగతా ఊళ్లు వెలవెలబోతున్నయ్' అనే చెప్పుకునే విధంగా మీరు పనులు చేయాలె. మిమ్మల్ని చూసి కాంగ్రెస్ నాయకులకు సిగ్గు రావాలె' అని చెప్పారు.

### కార్యకర్తలు ఒక్కొక్కరు ఒక్కో కేసీఆర్‌లా అద్భుతంగా కొట్లాడింండ్రు

పంచాయతీ ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్ కార్యకర్తలు ఒక్కొక్కరు ఒక్కో కేసీఆర్‌లా కొట్లాడింండ్రని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మెచ్చుకున్నారు. పెద్ద నేతలమని చెప్పుకునే కడియం శ్రీహరి లాంటివాళు పార్టీ మారినా.. కార్యకర్తలు పార్టీ గెలుపు కోసం శ్రమించారని అన్నారు. మహబూబాబాద్‌లో జరిగిన సర్పంచ్‌ల సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ హయాంలో మహబూబాబాద్‌లో జరిగిన అభివృద్ధి గురించి వివరించారు. 'బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణకు, మహబూబాబాద్‌కు ఎంత మేలు జరిగిందో ఒక్కసారి ఆలోచించండి. ఒకటిగాదు, రెండుగాదు ఏకంగా 3,400 తండాలను గ్రామపంచాయితీలు చేసిన నాయకుడు ఎవరు..? కేసీఆర్. గిరిజనుల రిజర్వేషన్‌లను 6 శాతం నుంచి 10 శాతానికి పెంచింది ఎవరు..? కేసీఆర్. తండాలను గ్రామపంచాయితీలు చేయడం మాత్రమే గాదు, ఇయ్యాల ప్రతి తండాలో ఒక నీళ్ల ట్యాంకర్ ఉన్నది, ఒక ట్రాక్టర్ ఉన్నది, ఒక డంపింగ్ యార్డు ఉన్నది, ఒక వైకుంఠదామం ఉన్నది, ఒక నర్సరీ ఉన్నది, ప్రతి ఇంటి ముంగిట ఒక నల్లా ఉన్నది. ఇవన్నీ చేసింది ఎవరు..? కేసీఆర్' అని కేటీఆర్ చెప్పారు. 'ఒకప్పుడు ఏ పల్లెకుపోయినా నీళ్ల కోసం తిప్పలు ఉండె. తాగునీళ్ల కోసం మహిళలు కిలోమీటర్ల దూరం పోవాల్సి వస్తుండె. మాకు నీళ్లు కావాలె అని నేతలకు బిందెలు అడ్డం బెట్టి గడబిడ జేస్తుంటే. ఇయ్యాళ్ల ఆ పరిస్థితి ఉందా తెలంగాణలో. లేదు. దేశంలోనే బ్రహ్మాండమైన గ్రామ పంచాయతీలు ఎక్కడ ఉన్నయంటే తెలంగాణలోనే. మరి వాటిని తయారు చేసింది ఎవరంటే కేసీఆరే. బీఆర్ఎస్ హయాంలో దయన్న (ఎర్రబెల్లి దయాకర్) పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా, నేను మున్సిపల్ శాఖ మంత్రిగా పని చేసినం. మా ఇద్దరి మధ్య పోటీ ఉంటుండె. దయన్న ఎప్పుడూ 'హే.. మీ శాఖ కంటే మా శాఖకే ఎక్కువ జాతీయ అవార్డులు వచ్చినయ్' అంటుండే. అది వాస్తవమే. దేశ జానాభాలో కేవలం 3 శాతం మాత్రమే ఉన్న తెలంగాణకు జాతీయ అవార్డులు ఎక్కువగా వస్తుండె' అని ఆయన గుర్తుచేశారు.

'దేశంలో ఎక్కడా లేని విధంగా పల్లెలను తీర్చిదిద్దుకున్నం. నాడు నాయకులు ఇంత అభివృద్ధి చేయడానికి బలం ఇచ్చింది పార్టీ కార్యకర్తలే. పెద్దోళ్లమని చెప్పుకునే నాయకులు పార్టీలు మారినా, కార్యకర్తలు పార్టీలు మారలే. ఈ జిల్లాలో కడియం శ్రీహరి లాంటోళ్లు పార్టీ మారినా కార్యకర్తలు పార్టీ కోసం పని చేసింండ్రు. ఒక్కొక్కరు ఒక్కో కేసీఆర్‌లా అద్భుతంగా కొట్లాడింండ్రు. లగచర్ల గురించి మహబూబాబాద్‌లో 30 వేల మందితో బీఆర్ఎస్ మీటింగ్ పెడితే.. ఆ దెబ్బకు దిగొచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే లగచర్ల నోటిఫికేషన్ రద్దుచేసి, జైల్లో పెట్టిన గిరిజన బిడ్డలను విడిచిపెట్టింది. ఇయ్యాల కూడా నాకు మహబూబాబాద్‌కు వస్తుంటే గుండెలనిండా సంతోషం అనిపించింది' అని కేటీఆర్ అన్నారు.

# మూడు కార్పొరేషన్‌లుగా మహా నగరం


-మొదటిపేజీ తరువాయి

విశ్వసనీయ సమాచారం. సైబరాబాద్, సికింద్రాబాద్ పేర్లతో ఆయా నగరపాలక సంస్థలను ఏర్పాటు చేయాలని ఇటీవల సీఎం రేవంత్? రెడ్డి వద్ద జరిగిన ఓ సమావేశంలో చర్చ జరగడం గమనార్హం. పాలకమండలి గడువు వచ్చే ఫిబ్రవరి 10తో ముగుస్తుంది. తర్వాత 300 డివిజన్లను మూడు భాగాలుగా చేసే ప్రక్రియ మొదలుకానుంది. మార్చి లేదా ఏప్రిల్‌లో ఎన్నికలు ఉంటాయనే ప్రచారం జోరుగా జరుగుతోంది. జులై నాటికి నిర్వహించకపోతే 2027 వరకు జరిగే అవకాశం ఉండదని సంబంధిత అధికారులు విశ్లేషిస్తున్నారు. జనగణన పూర్తవుతుందని, కొత్త జనాభా లెక్కల ప్రకారం పునర్విభజన చేపట్టి ఎన్నికలకు వెళ్లే అవకాశం ఉందంటుని చెబుతున్నారు.

### 4 వేల ఫిర్యాదుల తిరస్కరణ

వంద, రెండు వందలు కాదు. ఏకంగా 4 వేలకుపైగా ఫిర్యాదులు ఈ సమస్యపై బుట్ట దాఖలయ్యాయి. డివిజన్లు పెంచండి, హద్దులు మార్చండంటూ రాజకీయ నేతలు, శివారు ప్రాంత ప్రజలు ఇచ్చిన ఫిర్యాదులను జీహెచ్ఎంసీ నిర్మొహమాటంగా తిరస్కరించడం పట్ల ఆందోళన నెలకొంది. అందులో 90 శాతం అర్జీలు వేర్వేరు రాజకీయ పార్టీల నేతలవి కావడం గమనించాల్సిన విషయం. ముందుగా నిర్ణయించుకున్నట్లుగానే డివిజన్ల పునర్విభజనను పూర్తి చేశారనే విమర్శలు పెద్ద ఎత్తున వస్తున్నాయి. జనాభా, విస్తీర్ణం దృష్ట్యా సమతూకం పాటించలేదని కొంతమంది గగ్గోలు పెడుతున్నారు.

నిర్ణయం తీసుకున్నారిలా..
వచ్చిన ఫిర్యాదులు : 5,935
పూర్తిగా పరిగణనలోకి తీసుకున్నవి : 1,127
కొంతమేర పరిగణించినవి : 516
తిరస్కరించినవి : 4,292 (మొత్తం ఫిర్యాదుల్లో 72.31 శాతం)




ప్రతిపాదిత జోన్లు, డివిజన్లు
హైదరాబాద్ జోన్
శంషాబాద్ : 17
రాజేంద్రనగర్ : 29
చార్మినార్ : 25
ఎల్బీనగర్ : 24
సికింద్రాబాద్ జోన్
సికింద్రాబాద్ : 28
కుత్బుల్లాపూర్ : 27
మల్కాజిగిరి : 26
ఉప్పల్ : 24
సైబరాబాద్ జోన్
శేరిలింగంపల్లి : 26
ఖైరతాబాద్ : 25
గోల్కొండ : 26
కూకట్‌పల్లి : 23

మున్సిపల్? జోన్లు, డివిజన్ల కొత్త మ్యాప్?ను గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ విడుదల చేసింది. నగర పౌరులు, ప్రజా ప్రతినిధుల నుంచి వచ్చిన అభ్యంతరాలు, సూచనలను పరిగణలోకి తీసుకొని తుది నోటిఫికేషనుకు అనుగుణంగా 12 జోన్లు, 60 సర్కిళ్లు, 300 వార్డుల సరిహద్దులతో కూడిన మ్యాప్?ను జీహెచ్?ఎంసీ అధికారికంగా ప్రకటించింది. ఐదు జిల్లాలు, 47 మండలాలు, 311 గ్రామాల సరిహద్దులను కలుపుతూ ఔటర్ రింగ్ రోడ్డు వరకు విస్తరించిన మ్యాప్?ను నగర ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చింది.

### దేశంలోనే అతిపెద్ద కార్పొరేషన్

27 పట్టణ స్థానిక సంస్థల విలీనంతో, జీహెచ్?ఎంసీ అధికార పరిధి 650 చదరపు కిలోమీటర్ల నుంచి 2,053 చదరపు కిలోమీటర్లకు పెరిగింది. దీంతో రూ. 1.34 కోట్లకు పైగా జనాభాకు సేవలు అందించనున్న దేశంలోనే అతిపెద్ద మున్సిపల్ కార్పొరేషన్?గా జీహెచ్?ఎంసీ అవతరించింది. దీని ద్వారా ప్రజాప్రాతినిధ్యాన్ని మరింత బలోపేతం చేయడం, పరిపాలనా సామర్థ్యాన్ని పెంపొందించడం, తద్వారా విస్తరించిన పట్టణ ప్రాంతాల్లో పౌర సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడం లక్ష్యంగా జీహెచ్?ఎంసీ పనిచేయనుంది.

ఈ విస్తరణతో జీహెచ్ఎంసీ పరిధితో సరిపడా భూలభ్యత, రవాణా, నివాసం, వర్షపు నీటి పారుదల, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాల్లో సమగ్ర మెట్రోపాలిటన్ ప్రణాళికలు అమలు చేసే అవకాశం లభించనుంది. అలాగే కొత్తగా విలీనమైన ప్రాంతాలకు జీహెచ్ఎంసీ నిధులు, సాంకేతిక నైపుణ్యం, పారిశుధ్యం, ఘన వ్యర్థాల నిర్వహణ, ప్రజారోగ్యం, దోమల నివారణ, అత్యవసర సేవలు వంటి ప్రామాణిక పౌర సేవలు మరింత మెరుగ్గా అందనున్నాయి. ప్రపంచస్థాయి మెట్రోపాలిటన్ నగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దే దిశగా ఇది కీలక ఘట్టమని ప్రభుత్వం భావిస్తోంది.

# అంతా తానై... అన్నింటా తానై

**హైదరాబాద్ :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పార్టీలోనూ, ప్రభుత్వంలోనూ తనకు ఎదురు లేకుండా చేసుకుంటున్నారు. ఇతర రాష్ట్రాల మాదిరిగా ఆయనకు పోటీగా కాంగ్రెస్ లో మరొక నేత కనిపించడం లేదు. ఆ ప్రయత్నంలోనూ ఎవరూ లేరు. అందుకే తరచూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాను పదేళ్ల పాటు ముఖ్యమంత్రిని అని ప్రకటించుకుంటున్నారు. పార్టీ పదవులు, ప్రభుత్వ పదవుల విషయంలోనూ రేవంత్ రెడ్డి తన మాట చెల్లుబాటు చేసుకునేలా వ్యవహరిస్తున్నారు. పార్టీలోనూ, ప్రభుత్వంలోనూ ఏ నియామకం జరిగినప్పటికీ అందుకు రేవంత్ రెడ్డి అంగీకరించాల్సిన పరిస్థితులు ఉన్నాయి. ఒకరకంగా చెప్పాలంటే తెలంగాణ కాంగ్రెస్ కు, ప్రభుత్వానికి అంతా తానే అయి వ్యవహరిస్తున్నారన్నది వాస్తవం.గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు ఇలాంటి పరిస్థితులు కాంగ్రెస్ పార్టీలో కనిపించేవి. కానీ తర్వాత రోశయ్య, నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి హయాంలోనూ గ్రూపులు బాహాటంగా బయటపడేవి. కానీ మళ్లీ 2004 నాటి పరిస్థితులు కాంగ్రెస్ లో కనిపిస్తున్నాయన్నది వాస్తవం. కాంగ్రెస్ లో సీనియర్ నేతల నుంచి మంత్రుల వరకూ ఎవరూ రేవంత్ రెడ్డి నిర్ణయాన్ని ధిక్కరించే పరిస్థితులు లేవు. కాంగ్రెస్ పార్టీ నాయకత్వం కూడా రేవంత్ రెడ్డి కారణంగానే పార్టీ అధికారంలోకి వచ్చిందని బలంగా నమ్ముతుంది. అదే సమయంలో నాయకత్వం మరొకరికి చేతుల్లోకి బదిలీ చేసే ఆలోచన కూడా వారిలో కనిపించకపోవడం విశేషం. ఎందుకంటే సాఫీగా సాగుతున్న ప్రభుత్వంలో వేలు పెట్టడం ఇష్టం లేక మౌనంగా ఉంటుందిమరొకవైపు పార్టీలోనూ రేవంత్ రెడ్డి మాట చెల్లుబాటు అవుతుంది. పీసీసీ కార్యవర్గంలోనూ, అలాగే జిల్లా డీసీసీ అధ్యక్షుల ఎంపికలోనూ రేవంత్ చెప్పిన నేతల పేర్లే దాదాపుగా ఫైల్ అవుతున్నాయి. పీసీసీ చీఫ్ మహేష్ కుమార్, తెలంగాణ వ్యవహారాల ఇన్ ఛార్జి మీనాక్షి నటరాజన్ కూడా రేవంత్ మాటకు జై కొట్టాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఎన్నికల్లో గెలుపు, ఓటముల బాధ్యతను కూడా రేవంత్ రెడ్డి తానే స్వయంగా తీసుకుంటుండటం, ప్రత్యర్థి పార్టీలకు బలంగా సమాధానమిచ్చే మరొక నేత లేరు. అందుకే పార్టీలో వ్యతిరేక గళం విప్పే నేతలు సయితం నేడు సైలెంట్ అయిపోయారు. దీంతో రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలోనూ, ప్రభుత్వంలోనూ తిరుగులేని లీడర్ గా చెలామణి అవుతున్నారు.

## డ్రగ్స్ కేసులో సెలబ్రిటీల పేర్లు బయటకొచ్చాయి...

-మొదటిపేజీ తరువాయి

చేశారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో అకున్ సబర్వాల్ ఆధ్వర్యంలో జరిపిన 'డ్రగ్స్ కేసు' విచారణ నివేదికపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఈ సందర్భంగా నాటి డ్రగ్స్ కేసులో అనేక మంది బడా వ్యక్తుల పేర్లు, సినీ ప్రముఖులు ఉన్నారంటూ బండి సంజయ్ బాంబు పేల్చారు. డ్రగ్స్ కేసులో పట్టుబడిన వాళ్లను అకున్ సబర్వాల్ టీం నాడు విచారణ చేస్తే కేసీఆర్ కుటుంబ సభ్యులకు డ్రగ్స్ విక్రయదారులతో సంబంధాలున్నాయని తేలిందన్నారు. ఆ కుటుంబ సభ్యులు సైతం తమతో కలిసి డ్రగ్స్ తీసుకున్నారని డ్రగ్స్ కేసులో పట్టుబడి నిందితులు ఆనాడు అకున్ టీం ఎదుట వాంగ్మూలమిచ్చారని పేర్కొన్నారు. ఆ వాంగ్మూలంతో కూడిన ఆడియో, వీడియో రికార్డులు బయటకొస్తే తన కుటుంబ సభ్యుల రాజకీయ భవిష్యత్తు సమాధి అవుతుందని భయపడ్డ నాటి సీఎం కేసీఆర్ ఆకున్ సబర్వాల్ ను అర్ధాంతరంగా డ్రగ్స్ కేసు బాధ్యతల నుండి తప్పించారని తెలిపారు. అదే సమయంలో ఆ కేసుపై అకున్ సబర్వాల్ టీం రూపొందించిన నివేదికను, రికార్డు చేసిన ఆడియో, వీడియో, స్టేట్ మెంట్లన్నింటినీ నాటి సీఎస్ సోమేశ్ కుమార్ స్వాధీనం చేసుకున్నారని పేర్కొన్నారు. ఆ తరువాత డ్రగ్స్ కేసును పూర్తిగా నీరుగార్చారని మండిపడ్డారు. అకున్ సబర్వాల్ సేకరించిన ఆధారాలు, ఆడియో, వీడియో రికార్డులు, స్టేట్ మెంట్లను సోమేశ్ కుమార్ తదుపరి విచారణ టీంకు అప్పగించలేదని, వాటిని కోర్టుకు స్వాధీనం చేయలేదని తెలిపారు. ఈ మేరకు బండి సంజయ్ కుమార్ కొద్దిసేపటి క్రితం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వానికి నిజంగా డ్రగ్స్ నిర్మూలనపై చిత్తశుద్ధి ఉంటే సీఎం ఆధ్వర్యంలో పనిచేస్తున్న "ఈగల్" టీం వెంటనే రంగంలోకి దిగి సోమేశ్ కుమార్ ను విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఈగల్ టీం విచారణ తీరుపైనా ఈ సందర్భంగా బండి సంజయ్ అనుమానం వ్యక్తం చేశారు. ఈగల్ టీంకు నిజంగా లీగల్ గా అధికారాలున్నాయా? అని ప్రశ్నించారు. ఈగల్ టీంలో సమర్థులైన అధికారులు ఉన్నప్పటికీ, ఒకరిద్దరు అధికారులు మాత్రం డబ్బులకు అమ్ముడుపోయి డ్రగ్ పెడ్లర్లతో రాజీపడుతున్నారని తెలిపారు. నిన్నటి ఈగల్ టీం దాడిలో పెడ్లర్ల నుండి డ్రగ్స్ కొనుగోలు చేసిన ఇంతవరకు ఎందుకు అరెస్ట్ చేయలేదు? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో విచ్చల విడిగా పెరుగుతున్న డ్రగ్స్ విక్రయాలపై ఉక్కుపాదం మోపాలంటే... అకున్ సబర్వాల్ వంటి సమర్థులైన అధికారులకు తిరిగి 'డ్రగ్స్ కేసు' విచారణ బాధ్యతలను అప్పగించాలని డిమాండ్ చేశారు. అట్లా కాకుండా డ్రగ్స్ కేసు విచారణ తేల్చకుండా తూతూ మంత్రంగా కేసులు నమోదు చేసినంత మాత్రాన రాష్ట్రంలో డ్రగ్స్ నిర్మూలన సాధ్యం కానేకాదని స్పష్టం చేశారు.

2017 నాటి కేసు దర్యాప్తులో సినిమా ప్రముఖులు, మరికొందరు ప్రముఖుల పేర్లు వినవచ్చాయని ఆయన గుర్తు చేశారు. నాడు వారిని విచారించినప్పుడు కేసీఆర్ కుటుంబ సభ్యుల పేర్లు కూడా వినవచ్చాయని అన్నారు. ఇందుకు సంబంధించి ఆడియో, వీడియో ఆధారాలు ఉన్నాయని గుర్తు చేశారు. అయితే వాస్తవాలు బహిర్గతం కాకుండా నాటి ముఖ్యమంత్రి కేసీఆర్... అకున్ సబర్వాల్‌ను హఠాత్తుగా బదిలీ చేసి కేసును నీరుగార్చారని ఆరోపించారు. ఈ ఆధారాలు ఏమయ్యాయని ప్రశ్నించారు. వాటిని కోర్టు ముందు ఎందుకు ప్రవేశపెట్టలేదని నిలదీశారు. ఆధారాలను, వీడియో, ఆడియో స్టేట్‌మెంట్ రికార్డులను నాటి సీఎస్ సోమేశ్ కుమార్ స్వాధీనం చేసుకున్నారని, ఆయనను అదుపులోకి తీసుకుని ప్రశ్నించాలని డిమాండ్ చేశారు. అప్పుడే ఈ డ్రగ్స్ కేసు వెనుక ఉన్న నిజాలు వెలుగు చూస్తాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి నూతన సంవత్సరం, పండుగల సమయంలో మాత్రమే డ్రగ్స్ గుర్తుకు వస్తున్నాయని ఎద్దేవా చేశారు. జీరో డ్రగ్స్ విధానం ఇదేనా అని ప్రశ్నించారు. సమర్థులైన అధికారులు ఉన్నప్పటికీ, కొంతమంది లంచాలకు మరిగి డ్రగ్స్ వ్యాపారులతో రాజీపడ్డారనే విశ్వసనీయ సమాచారం ఉందని బండి సంజయ్ పేర్కొన్నారు. డ్రగ్స్‌ను నిర్మూలించాలనుకుంటే అకున్ సబర్వాల్ లాంటి సమర్థులైన అధికారులకు దర్యాప్తును అప్పగించాలని డిమాండ్ చేశారు. ఎప్పుడో ఒకసారి చర్యలు తీసుకున్నంత మాత్రాన, తీసుకుంటామని చెప్పినంత మాత్రాన డ్రగ్స్ నిర్మూలన జరగదని అన్నారు. డ్రగ్స్ కేసులో పారదర్శక, వేగవంతమైన విచారణను డిమాండ్ చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు.

## కేబినెట్ విస్తరణపై సీఎం కసరత్తు..

-మొదటిపేజీ తరువాయి

సమయంలోనే ఆయనకు పదవి రాకపోవడంపై బహిరంగంగానే అసంతృప్తి వ్యక్తం చేశారు. కులమే అడ్డంకి అయితే.. బీసీకి మంత్రి పదవి ఇవ్వాలనుకుంటే.. తానే స్వయంగా రాజీనామా చేసి బీసీని గెలిపించుకుంటానంటూ బాహాటంగానే చెప్పారాయన.

### పార్టీ హామీ ఇచ్చిందంటున్న రాజగోపాల్‌రెడ్డి

ఇక.. కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి కూడా గతంలో పార్టీ హామీ ఇచ్చింది. తనకు మంత్రి పదవి ఖాయమైందంటూ ఇప్పటికే ఆయన పలుమార్లు ప్రకటించుకున్నారు. రాజగోపాల్‌రెడ్డి అనుచరులు ఫ్లెక్సీలు కూడా కట్టారు. పంచాయతీ ఎన్నికలు పూర్తైన తర్వాత కూడా తనకు మంత్రి పదవి వస్తుందంటూ బహిరంగంగానే చెప్పారు.

మరోవైపు బీసీ కోటాలో ఆదిశ్రీనివాస్, ఎస్టీ కోటాలో బాలు నాయక్ పేర్లు కూడా మంత్రి పదవి రేసులో వినిపిస్తున్నాయి. ఒక బీసీ, ఒక ఓసీకి ఇస్తారా.. లేదంటే, రెండూ ఓసీలకే ఇస్తారా అనేదే ఇప్పుడు సస్పెన్స్. కేవలం విస్తరణకే పరిమితమా.. లేక, శాఖల మార్పులు కూడా ఉంటాయా అనే దానిపైనా పార్టీలో చర్చ జరుగుతోంది.

### డిప్యూటీ స్పీకర్‌గా రామచంద్రనాయక్

చీఫ్ విప్‌తో పాటు అడ్లూరి స్థానంలో ఖాళీ అయిన విప్ భర్తీపైనా పార్టీ ఫోకస్ పెట్టింది. మంత్రి పదవి దక్కని వాళ్లతో పాటు సీనియర్లు.. విప్ పదవి రేసులో ఉన్నారు. అదే సమయంలో డిప్యూటీ స్పీకర్‌గా రామచంద్రనాయక్‌ను నియమించేందుకూ రేవంత్ కసరత్తు చేస్తున్నారు. అన్ని పదవులు భర్తీ చేసి.. కొత్త ఏడాదిలో ఫుల్ కేబినెట్‌తో ముందుకెళ్లాలని రేవంత్ భావిస్తున్నారు. మరి.. ఎవరికి ఏ పదవి దక్కుతుందనేది వెయిట్.. అండ్ సీ.

## కడియంను తప్పించేశారు..

**వరంగల్ :** స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని అనర్హత వేటు నుంచి తప్పించే ప్రయత్నాలు జరుగుతున్నాయని బీఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్నారు. కడియం శ్రీహరి 2023 శాసనసభ ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి స్టేషన్ ఘన్ పూర్ నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. అయితే ఆయన తర్వాత తన కుమార్తె కావ్యతో కలసి కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయాన్ని ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేతలు గుర్తు చేస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అప్పటి కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్ ఛార్జి దీపాదాస్ మున్షీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారంటూ అప్పటి ఫొటోలను సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారు. దీంతో పాటు కడియం శ్రీహరి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం ఫొటోలను కూడా వైరల్ చేస్తున్నారు.బీఆర్ఎస్ నుంచి గత ఎన్నికల్లో గెలిచిన 10 మంది ఎమ్మెల్యేలపై అనర్హత పిటీషన్లను పరిశీలించి తగిన నిర్ణయం తీసుకోవాలంటూ సుప్రీంకోర్టు ఆదేశాలతో స్పీకర్ గడ్డం ప్రసాదరావు విచారణ ప్రారంభించారు. ఇప్పటికే ఐదుగురు ఎమ్మెల్యేలు పార్టీ మారారనడానికి ఎలాంటి ఆధారాలు లేవని క్లీన్ చిట్ ఇచ్చారు. అయితే తొలి నుంచి ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పై అనర్హత వేటు పడుతుందని భావించారు. దానం నాగేందర్ నేరుగా 2024 లో జరిగిన ఎన్నికల్లో సికింద్రాబాద్ పార్లమెంటు స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేయగా, కడియం శ్రీహరి కుమార్తె కావ్య వరంగల్ ఎంపీ పదవికి పోటీ చేశారు. ఆ ఎన్నికల్లో కడియం శ్రీహరి తన కుమార్తె గెలుపు కోసం పనిచేశారంటున్నారు.అంటే ఈ ఇద్దరు కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు స్పష్టమైన ఆధారాలున్నాయన్నది బీఆర్ఎస్ నేతల వాదన. కానీ కాంగ్రెస నాయకత్వం మాత్రం కేవలం ఖైరతాబాద్ నియోజకవర్గం నుంచి పోటీ చేసి గెలిచిన దానం నాగేందర్ ఒక్కరి విషయంలోనే నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్ నగరంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో గెలుపుతో సిటీలో మరొక ఉప ఎన్నికలోనైనా సులువుగా గెలవాలని భావించి ఉండవచ్చు. అదే గ్రామీణ ప్రాంతమైన స్టేషన్ ఘన్ పూర్ లో ఉప ఎన్నికలు జరిపి చేయి కాల్చుకునే పరిస్థితుల్లో కాంగ్రెస నాయకత్వం లేదన్నది అర్థమవుతుంది. అందుకే తాను బీఆర్ఎస్ లోనే కొనసాగుతున్నట్లు కడియం శ్రీహరి స్పీకర్ కు ఇటీవల వివరణ ఇచ్చారంటున్నారు. మొత్తం మీద ఉప ఎన్నికల బరి నుంచి కాంగ్రెస్ నాయకత్వం తెలివిగా తప్పించిందన్న విమర్శలను బీఆర్ఎస్ పార్టీ ఘాటుగా చేస్తుంది. మరి స్పీకర్ నిర్ణయం ఎలా ఉంటుందో చూడాల్సి ఉంది.

# బొక్క కోసం కుక్కలా ఎదురుచూసే పరిస్థితి నీది

మా పార్టీ నాయకుల గురించి మాట్లాడే అర్హత నీకు లేదు: బచ్చల భారతి



**సామాన్యుడి అస్త్రం మణుగూరు:** బొక్క కోసం కుక్కలా ఎదురుచూస్తూ మండల అధ్యక్ష పదవి కోసం అర్హత లేని స్టేట్మెంట్లు ఇస్తున్న నవీన్ తన స్థాయిని గుర్తించాలని తెలుగుదేశం పార్టీ నాయకురాలు, మాజీ సర్పంచ్ బచ్చల భారతి పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీపై ఎమ్మెల్యే తీరుకు నిరసనగా రాష్ట్ర నాయకుడు వట్టం నారాయణ దొర స్టేట్మెంట్ ఇస్తే అర్హత లేని నవీన్ విషయం తెలియకుండా ఖండిస్తున్నానంటూ ఇచ్చిన ప్రకటనలు హాస్యాస్పదంగా ఉన్నాయన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో పినపాక నియోజకవర్గం లో టిడిపి దమ్మేంటో తెలుసు కాబట్టి ఆనాడు మీ ఎమ్మెల్యే మా కార్యాలయానికి వచ్చి మా మద్దతు కావాలని కోరడం వల్లే కాంగ్రెస్ పార్టీని గెలిపించేందుకు తామంతా కృషి చేశాం. రాష్ట్రవ్యాప్తంగా టిడిపి మద్దతుతోనే కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిందని స్వయాన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే ప్రకటించారు. అది తెలుసుకోకుండా అర్హత లేని నవీన్ అడ్డగోలు మాటలు మాట్లాడడం తగ్గించుకుంటే మంచిది అడ్డగోలుగా మాట్లాడితే నాలుక చీరేస్తాం జాగ్రత్త. మా నాయకుడు వట్టం నారాయణ మాట్లాడిన దాంట్లో ఏదైనా తప్పు ఉంటే ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు స్పందించాలి. కానీ మండల అధ్యక్ష పదవి కోసం కక్కుర్తి పడే నువ్వు మా గురించి మాట్లాడితే తగిన బుద్ధి చెబుతాం. మా మద్దతు కోరి పాయం మా కార్యాలయం కి వచ్చిన రోజు నువ్వు ఎక్కడ ఉన్నావో ఒకసారి పరిశీలించుకో. మీకు అంత దమ్మే ఉంటే ఆరోజు గతిలేక మా దగ్గరకు ఎందుకు సర్పంచ్ గా ఉండి సమితి సింగారం పంచాయతీని పట్టించుకోలేదని విమర్శిస్తున్న మీరు మా కుటుంబాన్ని పొంగులేటి దగ్గరికి తీసుకువెళ్లి నా గురించి, 10 ఏళ్ల నా పాలన గురించి గొప్పగా వివరించిన రోజున ఈ జ్ఞానం ఏమైంది. ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేక దాన్ని సమర్ధించుకునేందుకు ఈరోజు మీరు మాట్లాడుతున్నది పాలు తాగి రొమ్ము గుద్దిన తీరుగా ఉంది. స్థాయిని మరిచి గిరిజనులను చిన్నచూపు చూస్తూ తప్పుడు మాటలు మాట్లాడితే తాటతీస్తామని హెచ్చరిస్తున్నాం. మాకు మద్దతు ఇచ్చిన నాయకులు కూడా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులే అని తెలుసుకో. ఇచ్చిన మాట నిలబెట్టుకోలేని మీ పార్టీ నాయకులు మాట మీద నిలబడే ఆ నాయకుల గురించి మాట్లాడడం చూస్తే దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉంది. ఇప్పటికైనా నీ అర్హత స్థాయి గుర్తుంచుకుంటే మంచిదని సూచిస్తున్నాం.

## కోడి కత్తులు తయారీదారులపై దాడులు, 200 కోడి కత్తులు స్వాధీనం



**సామాన్యుడి అస్త్రం తూర్పుగోదావరి :** గోకవరం మండలం కామరాజుపేట, కొత్తపల్లి గ్రామాల్లో కోరుకొండ సి.ఐ. ఎస్.వి.వి.ఎస్ మూర్తి ఆధ్వర్యంలో కోడి కత్తులు తయారీదారులపై దాడులు చేసి కొత్తపల్లి గ్రామానికి చెందిన 1) చేదులూరి వీరబాబు, 2) సూరంపూడి కోటేశ్వర రావు ఏ లింగయ్య మరియు కామరాజుపేట గ్రామానికి చెందిన 3) వేములూరి నాగేశ్వరరావు అనువారిని అదుపులోనికి తీసుకొని, వారి వద్ద నుండి 200 కోడికత్తులు, కత్తుల తయారీకి ఉపయోగించే రెండు మోటర్ మిషన్ లు, రేకులు మరియు ఇతర సామాగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు సి.ఐ. ఎస్.వి.వి.ఎస్ మూర్తి తెలిపారు. రానున్న సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామాల్లో కోడిపందాలు, పేకాట వంటి అసాంఘిక కార్యక్రమాలు నివారించుటకు గాను ఈ దాడులు చేసినట్లు ఆయన తెలిపారు. గ్రామ పెద్దలు, ప్రజలు సాంప్రదాయ క్రీడలను ప్రోత్సహించాలని, ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఈ సంధర్భంగా ఆయన హెచ్చరించారు. ఈ దాడుల్లో గోకవరం ఎస్సై వి.ఎన్.వి. పవన్ కుమార్, ఉమన్ ఎస్సై బి.నాగమణి మరియు సిబ్బంది పాల్గొన్నట్లు ఆయన తెలిపారు. ముద్దాయిల వివరాలు: 1) చేదులూరి వీరబాబు, రా/శీ గంగారావు, చూ/41 ేతీం, జ/కాపు, కొత్తపల్లి (ఎ), గోకవరం మండలం. 2) సూరంపూడి కోటేశ్వర రావు ఏ లింగయ్య, రా/శీ నరసింహమూర్తి, చూ/42 ేతీం, జ/శెట్టిబలిజ, కొత్తపల్లి (ఎ), గోకవరం మండలం. 3) వేములూరి నాగేశ్వరరావు, రా/శీ రాములు, చూ/55ేతీం, జ/విశ్వ బ్రాహ్మిణ, కామరాజుపేట(ఎ), గోకవరం మండలం.

## దళారులకు చెక్ కాఫీ రైతులకు జీసీసీ భరోసా

జీసీసీ ద్వారానే కాఫీ విక్రయం చేయాలి : రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్



**సామాన్యుడి అస్త్రం అల్లూరి :** అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు మండలం మోదపల్లి పంచాయతీ పరిధిలోని మోదపల్లి గ్రామంలో కాఫీ రైతుల కోసం నిర్వహించిన అవగాహన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర గిరిజన సహకార సంస్థ (జీసీసీ) చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన కాఫీ రైతులు దళారుల మాయమాటలను నమ్మి మోసపోవద్దని, ప్రతి రైతు తప్పనిసరిగా జీసీసీ ద్వారానే తమ కాఫీని విక్రయించాలని స్పష్టం చేశారు. జీసీసీ ద్వారా విక్రయించే కాఫీకి న్యాయమైన ధరలు చెల్లిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం కిలో పార్చ్మెంట్ కాఫీకి రూ.450, చెర్రీ కాఫీకి రూ.270, రోబస్టా చెర్రీ కాఫీకి రూ.170 చొప్పున ధరలు అందిస్తున్నామని వెల్లడించారు. అరకు ప్రాంత గిరిజనులు పండించిన కాఫీకి అంతర్జాతీయ మార్కెట్లో ప్రత్యేక గుర్తింపు తీసుకురావడంలో జీసీసీ కీలక పాత్ర పోషించిందని చైర్మన్ తెలిపారు. గిరిజన రైతులు ఆర్థికంగా బలోపేతం కావడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఈ దిశగా కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కాఫీ కొనుగోలు ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైతులకు ఎలాంటి అన్యాయం జరగకుండా ప్రతి దశలో పర్యవేక్షణ ఉండాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జీసీసీ డైరెక్టర్ బొర్రా నాగరాజు, రాష్ట్ర ఎస్టీ సెల్ ఆర్గనైజేషన్ సెక్రటరీ సాగర సుబ్బారావు, టీడీపీ యువ నాయకులు త్రినాథ్, మురళి, మల్లేష్, జీసీసీ మేనేజర్లు, కాఫీ పులింగ్ సిబ్బంది, స్థానిక కాఫీ రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## డ్రగ్స్ కేసుల వ్యవహారంపై దుమారం

**హైదరాబాద్ :** తెలంగాణలో డ్రగ్స్ కేసుల వ్యవహారంపై దుమారం రేగుతోంది. తాజాగా హీరోయిన్ రకుల్ ప్రీత్ సోదరుడు అమన్ ప్రీత్ డ్రగ్స్ కేసులో ఉన్నట్లుగా పోలీసులు తేల్చడంతో ఈ అంశంపై కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పందించారు. అప్పట్లో ఐపీఎస్ అధికారి ఆకున్ సబర్వాల్ నేతృత్వంలో జరిగిన దర్యాప్తు ఏమైంది? సేకరించిన కీలక ఆధారాలు ఎటు పోయాయని ఆయన ప్రశ్నిస్తూ చేసిన ట్వీట్ వైరల్ గా మారింది. పోలీసు అధికారి అకున్ సభర్వాల్ బృందం నిందితులను విచారించినప్పుడు, వారు డ్రగ్ డీలర్లను మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు కుటుంబ సభ్యులతో సంబంధం ఉందని వాంగ్మూలాలు ఇచ్చారని బండి సంజయ్ ఆరోపించారు. కెసిఆర్ కుటుంబ సభ్యులు తమతో డ్రగ్స్ తీసుకున్నారని వారు స్పష్టంగా పేర్కొన్నారు. ఈ ప్రకటనలను ఆడియో, వీడియో ఆధారాలతో పాటు అధికారికంగా రికార్డ్ చేశారని ఆయన తెలిపారు. ఈ వాస్తవాలు బయటపడితే రాజకీయ పరిణామాలు తలెత్తుతాయనే భయంతో, కెసిఆర్ అకస్మాత్తుగా అకున్ సభర్వాల్‌ను అక్కడి నుంచి బదిలీ చేసి కేసును నీరుగార్చారన్నారు. ఆడియో రికార్డింగ్‌లు, వీడియో ఫుటేజ్‌లు, లిఖితపూర్వక ప్రకటనలతో సహా సేకరించిన అన్ని ఆధారాలను, తరువాత ప్రధాన కార్యదర్శిగా

## బొక్క కోసం అడ్డా దారిలో గద్దెనెక్కలని ప్రయత్నించి విఫలమైన పరిస్థితి నీది

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గురించి మాట్లాడే అర్హత స్థాయి నీకు లేదు..

అహర్నిశలు పార్టీ కోసం నిబద్ధతగా, నిజాయితి గా క్రమశిక్షణ గల నాయకుడు నవీన్

మీ దృష్టిలో గిరిజన నాయకుడు కాదా ఎమ్మెల్యే

మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కూరపాటి సౌజన్య



**సామాన్యుడి అస్త్రం మణుగూరు:** కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీ ని కాపాడుకుంటూ, అన్నా అంటే నేనున్నానంటూ, నిరుపేదలకు భరోసా కల్పించే మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పిరినాకి నవీన్ విమర్శించే కనీస నైతిక హక్కు, రోజుకో పార్టీ కండవాలు మార్చే నాయకులకు లేదని, బొక్క కోసం...... సర్పంచ్ అవ్వాలని ఎదురు చూసి ప్రజలచేతిలో ఘోర పరాజయం అయిన అక్కసుతో పాపులరిటీ కోసం అర్హత లేని స్టేట్మెంట్లు ఇస్తున్న మాజీ సర్పంచ్ బచ్చల భారతి తన స్థాయి ఏంటో గుర్తించుకోవాలని మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు కూరపాటి సౌజన్య అన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకుడు వట్టం నారాయణ, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పై అమర్యాదగా అవమానంగా మాట్లాడి కాంగ్రెస్ పార్టీ ని కించపరిచే విధంగా స్టేట్మెంట్ ఇస్తే బాధ్యత గల మండల అధ్యక్షుడు హోదాలో పిరినాకి నవీన్ ఖండిస్తే అది చూసి మీరు ఇచ్చిన ప్రకటన హాస్యాస్పదంగా ఉంది. పంచాయితి ఎన్నికలో మీకు మీ పార్టీ కి దమ్ము ఉంటే మా పార్టీ మద్దతు అని ఎందుకు పెట్టుకున్నారు. సిగ్గులేకుండా మా నాయకుల బొమ్మలు వేసుకొని ఓట్లు అడిగినప్పుడు ఎటుపోయినది మీ దమ్ము.... అని అడుగుతున్నాం. అది తెలుసుకోకుండా అర్హత లేని స్థాయి లేని నువ్వు కాంగ్రెస్ పార్టీని ఎమ్మెల్యేని కాంగ్రెస్ పార్టీ గత ఏడు సంవత్సరాలలో ఎన్నో ఉడుదుడుకులు ఎదుర్కొంటున్న సమయంలో పార్టీకి అండగా టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడుగా, మండల కాంగ్రెస్ అధ్యక్షులుగా, పార్టీకి క్రమశిక్షణ కార్యకర్తగా సేవలందిస్తూ మణుగూరు మండలంలో అసెంబ్లీ పార్లమెంట్ మొన్న జరిగినటువంటి స్థానిక సంస్థల ఎలక్షన్ లో ఏ విధమైన మెజార్టీతో పార్టీ గెలుపుకు కృషి చేస్తున్నటువంటి నిజాయితీ గల కాంగ్రెస్ నాయకుడు నవీన్ 10 సంవత్సరలు నిజాయితీ పాలన చేసి ఉంటే ఏ పార్టీ పొత్తులతో పని లేకుండా ఈరోజు ప్రజలు మిమ్మల్ని ఆశీర్వదించేవారు. సమతి సింగారం గ్రామపంచాయతీలో మీ పాలనలో విసిగిపోయిన ప్రజలు చిత్తుచిత్తుగా ఓడించారు. ఇప్పటికైనా అర్థం కాలేదా కాంగ్రెస్ పార్టీ దమ్ము ఏంటో మండల అధ్యక్షుడు పనితనం ఏంటో నియోజకవర్గ ఎమ్మెల్యే పవర్ ఏంటో తెలిసి మతిభ్రమించి సోషల్ మీడియా ద్వారా అయినా క్రేజ్ పొందుదామని మీ ప్రయత్నానికి హాట్సాఫ్ మద్దతు ఇవ్వలేదని ఈర్ష్య పెంచుకొని పిచ్చిగా దిగజారిపోయి మాట్లాడుతుంది నువ్వు నవీన్ అన్నకు పదవి వచ్చింది ఇప్పుడు కాదు అది తెలుసుకో మీ టీడీపీ రాష్ట్ర నాయకులు, మీరు ఏ స్థాయి నాయకులో మీరే ఆలోచించుకోవాలి. గిరిజన ఎమ్మెల్యే పట్ల మీరు మాట్లాడితే ప్రవచనం నా మాజీ ఇప్పటికైనా నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడడండి ఇప్పుటికే అబద్దాలు చెప్పిన మీ నాలుకలు చీల్చారు ఈసారి మా జోలికి వస్తే నాలుకలు తెగుతాయి అని హెచ్చరిస్తున్నాం. ఈకార్యక్రమంలో ఊకే కృష్ణవేణి 4వార్డ్ సభ్యురాలు, కొలపిన్ని మానస 5వార్డ్ సభ్యురాలు, బిగినేని వరలక్ష్మి జిల్లా మహిళా కాంగ్రెస్ నాయ కులు, యండి నజుమా, యండి షబానా, యండి యాకుబీ తదితర మహిళానాయకులు పాల్గొన్నారు.

## ప్రజలు నచ్చిన నాయకుడు.. ప్రజలు మెచ్చిన సేవకుడు.!

గ్రామాభివృద్ధే ధ్యేయంగా లంకమల్లారం సర్పంచ్

ప్రజాసేవలోనే తన సంతృప్తి ఉందన్న సర్పంచ్ పూనెం రమేష్




**సామాన్యుడి అస్త్రం మణుగూరు :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలం లంకమల్లారం గ్రామపంచాయితీలో సర్పంచ్ పూనెం రమేష్ తన గ్రామాభివృద్ధే ధ్యేయంగా తన సొంత ఖర్చులతో నర్సరీ మొక్కలకు మట్టిని తోలించడం జరిగింది. సర్పంచు గా గెలిచి పాలక వర్గంలో బాధ్యతలు చేపట్టిన చెక్ పవర్ లేకపోయే.. నిధులు అందక పాయే.. అయినా ఎవరో వస్తారు.. ఏదో చేస్తారని ఎదురు చూడక, జనం నచ్చిన నాయకుడిగా.. జనం మెచ్చిన సేవకుడిగా.. ప్రజలకు ఇచ్చిన మాట కోసం.. గ్రామాభివృద్ధే ధ్యేయంగా వంశపారంపర్యంగా తాత తగ్గ మనువడిగా ప్రజా సేవేలోనే ప్రజా సంక్షేమంలోనే తనకు సంతృప్తిని ఇస్తుందని, ఖర్చుకు వెనుకడకా.. సేవలందించడంలో తనదైన శైలిలో ముందుకు సాగుతున్న లంకమల్లారం సర్పంచ్ పూనెం రమేష్. ఈ సందర్భంగా లంకమల్లారం పంచాయితీ కార్యదర్శి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమంలో పంచాయితీ సిబ్బంది కోరగట్ల సారయ్య, పూనెం వెంకటనర్సు, పూనెం పాపారావు తదితరులు పాల్గొన్నారు.

# హుకుంపేటలో వైసీపీ కీలక భేటీ

ప్రజల నమ్మకమే పార్టీకి అసలైన బలం ఎమ్మెల్యే

రేగం మత్స్యలింగం

ప్రజా సమస్యలే అజెండాడ క్షేత్రస్థాయిలో

ఉద్యమాత్మక కార్యాచరణకు పిలుపు




**సామాన్యుడి అస్త్రం హుకుంపేట:** అరకు నియోజకవర్గ రాజకీయాల్లో కీలక స్థానాన్ని సంపాదించుకున్న హుకుంపేట మండల కేంద్రంలో శనివారం వైసీపీ శ్రేణులతో అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం అత్యవసర సమావేశం నిర్వహించారు. పార్టీ భవిష్యత్ కార్యాచరణ, ప్రజా సమస్యలపై పోరాటం, క్షేత్రస్థాయిలో సంస్థాగత బలోపేతమే ఈ సమావేశానికి ప్రధాన అజెండాగా నిలిచాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం మాట్లాడుతూ, ప్రజల నమ్మకమే వైసీపీకి అసలైన రాజకీయ శక్తి అని స్పష్టం చేశారు. గిరిజన ప్రాంతాల్లో నెలకొన్న మౌలిక వసతుల కొరత, ఉపాధి అవకాశాల లేమి, తాగునీటి సమస్యలు, వైద్యంవిద్య వంటి కీలక అంశాలపై పార్టీ శ్రేణులు సమిష్టిగా ఉద్యమాత్మకంగా స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల మధ్యే ఉండి, వారి కష్టసుఖాల్లో భాగస్వాములై, సమస్యలకు గట్టి గొంతుకగా నిలవడమే వైసీపీ రాజకీయ దిశ అని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి అర్హ కుటుంబానికి చేరేలా కార్యకర్తలు పర్యవేక్షణ బాధ్యతలు చేపట్టాలని సూచించారు. ఎక్కడైనా లోపాలు, నిర్లక్ష్యం ఉంటే వాటిని వెంటనే పార్టీ దృష్టికి తీసుకురావాలని, ప్రజల తరపున ప్రశ్నించే ధైర్యం కార్యకర్తల్లో ఉండాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. పార్టీ శ్రేణుల మధ్య సమన్వయం, క్రమశిక్షణ, ఐక్యత ఉంటేనే రానున్న రాజకీయ సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కోగలమని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో హుకుంపేట మండల వైసీపీ అధ్యక్షుడు పాంగి అనిల్ మాట్లాడుతూ, మండల స్థాయిలో పార్టీ కార్యక్రమాలను మరింత వేగవంతం చేస్తామని హామీ ఇచ్చారు. కార్యకర్తలకు అండగా నిలుస్తూ, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పార్టీని మరింత బలోపేతం చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పూర్ణ, ఉపాధ్యక్షులు వెంకటరావు, మండల ఇంచార్జి పాంగి సింహాచలం, సంతరి, సర్పంచ్ బాలన్న గండేరు, చిన్నసత్యం, సాలమాన్, శివాజీ, మాత్యరాజు, కామేష్, తెల్లన్న, ప్రసాదరావు తదితర వైసీపీ నాయకులు, గ్రామస్థాయి నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సమావేశం ముగిసే సరికి పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొనగా, రానున్న రోజుల్లో ప్రజా సమస్యలపై మరింత దూకుడుగా ముందుకు సాగేందుకు ఈ భేటీ దోహదపడిందని నాయకులు అభిప్రాయపడ్డారు.

## పోలవరం నిర్వాసితుల ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ పంపిణీ వేగవంతం చేయాలి.

పునరావస కాలనీలలో మౌలిక వసతులను కల్పించాలి.

జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్



**సామాన్యుడి అస్త్రం పాడేరు :** పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ పంపిణీ నీ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ అధికారులకు ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ చాంబర్ నండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వర్చువల్ గా పోలవరం ప్రాజెక్ట్ అధికారులతో ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ పంపిణీ, తీసుకోవలసిన చర్యలపై సమీక్షా సమావేశం నిర్వహించి పలు చూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నిర్వాసితులకు ప్యాకేజీ పంపిణీ విషయంలో అధికారులు అలసత్వం వహించరాదన్నారు. ప్రాజెక్టు నిర్వాసితులను అయోమయానికి గురిచేసే విధంగా ప్రకటనలు చేసే వారిపై చట్ట పరంగా చర్యలు తీసుకుంటామన్నారు. పునరావాస కాలనీలలో మౌలిక వసతులు కల్పించుటను వేగవంతం చేయాలన్నారు. ప్యాకేజీ తీసుకున్న లబ్ధిదారుల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్ పోర్టల్ నందు పొందుపరచాలన్నారు. ప్రాజెక్ట్ యొక్క ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ పంపిణీ సమగ్ర వివరాలను జిల్లా కలెక్టర్ యొక్క కార్యాలయానికి ఎప్పటికప్పుడు అందించాలన్నారు. ప్యాకేజీ తీసుకొకుండా ఉన్న లబ్ధిదారులు అందుబాటులో లేనియెడల వారికి బంధుమిత్రుల ద్వారా సమాచారం అందించాలన్నారు. నిర్వాసితుల పునరావాస కాలనీలకు భూమి అందుబాటులో లేని యెడల భూసేకరణ చేపట్టాలన్నారు. గ్రామ సభలను నిర్వహించి నిర్వాసితుల నుండి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ పంపిణీ సమర్ధన తీర్మానం చేపట్టాలన్నారు. నిర్వాసిత కాలనీలో గృహాలను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పోలవరం ప్రాజెక్ట్ పరిపాలనాధికారి వి. అభిషేక్ , ఐటీడీఏ రంపచోడవరం పివో బి. స్మరణ్ రాజ్, చింతూరు ఐటిడిఏ ఇంచార్జ్ పిఓ సబ్ కలెక్టర్ శుభం నొక్వాల్ జిల్లా గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ బాబు, పోలవరం ప్రాజెక్టు అధికారులు, పోలవరం ప్రాజెక్టు ముప్పు మండలాల రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కోనా ఆదిత్య వర్ధన్ కుటుంబానికి ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు పరామర్శ

**అకాల మరణంతో విషాదంలో మునిగిన కుటుంబానికి అండగా నిలిచిన ప్రజానాయకుడు పాడేరు ఎమ్మెల్యే మత్యరాస విశ్వేశ్వరరాజు**

**సామాన్యుడి అస్త్రం అల్లూరి :** పాడేరు నియోజకవర్గం । జి. మాడుగుల మండలం జీవితాన్ని ఇప్పుడే కలలతో నింపుకుంటున్న వయసులోనే, తల్లిదండ్రుల ఆశలకు ప్రతిరూపమైన ఓ బాలుడి అకాల మరణండ జి. మాడుగుల గ్రామాన్ని శోకసంద్రంలో ముంచెత్తింది. జి. మాడుగుల గ్రామానికి చెందిన కోనా ఆదిత్య వర్ధన్ (15) ఈ రోజు తెల్లవారు జామున పాడేరు ప్రాంతీయ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ విషాద వార్త తెలుసుకున్న వెంటనే పాడేరు శాసనసభ్యులు, వైఎస్సార్ సీపీ అల్లూరి జిల్లా అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు ఆసుపత్రికి చేరుకొని ఆదిత్య వర్ధన్ కుటుంబాన్ని పరామర్శించారు. కుమారుడిని కోల్పోయిన ఆవేదనతో కన్నీట్లో మునిగిపోయిన తల్లిని, కుటుంబ సభ్యులను ఓదార్చిన ఎమ్మెల్యే , "ఇలాంటి కఠిన సమయంలో కుటుంబానికి అండగా ఉండటం నా బాధ్యత" అని పేర్కొంటూ, వారికి మనోధైర్యం కల్పించారు. పార్టీ, ప్రభుత్వ పరంగా సాధ్యమైన అన్ని




సహాయాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. తన బిడ్డను కోల్పోయిన తల్లి వేదనను చూసి అక్కడ ఉన్నవారందరూ కలచివేశారు. ఆ సమయంలో ఎమ్మెల్యే చూపిన మానవీయ స్పర్శ, అనుభూతి మాటలు కుటుంబానికి కొంత ఊరటను కలిగించాయి. ప్రజల కష్టసుఖాల్లో ముందుండే నాయకుడిగా మత్స్యరాస విశ్వేశ్వర రాజు మరోసారి నిలిచారని గ్రామస్తులు భావోద్వేగంతో తెలిపారు. ఈ పరామర్శ కార్యక్రమంలో జి. మాడుగుల గ్రామ సర్పంచ్ కిముడు రాంబాబు , వైఎస్సార్ సీపీ జిల్లా అధికార ప్రతినిధి సురేష్ కుమార్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కుటుంబానికి సానుభూతి తెలిపారు. అకాల మరణంతో విషాదంలో ఉన్న కోనా ఆదిత్య వర్ధన్ కుటుంబానికి పాడేరు నియోజకవర్గం అంతటా సంతాపం వెల్లువెత్తుతోంది.

# మావోయిస్ట్ ప్రభావిత ప్రాంతాల్లో మహిళలకు ఉపాధి వెలుగు

**'సరళ్' కార్యక్రమం ద్వారా గిరిజన మహిళలకు టైలరింగ్ శిక్షణ ప్రారంభం**

**ఆర్థిక స్వావలంబన దిశగా జిల్లా పోలీసుల వినూత్న ప్రయత్నం**

**సామాన్యుడి అస్త్రం అల్లూరి:** మావోయిస్ట్ ప్రభావిత ప్రాంతాలకు చెందిన నిరుద్యోగ గిరిజన మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో అల్లూరి సీతారామరాజు జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో 'సరళ్' (స్కిల్ అడ్వాన్స్మెంట్ మరియు రెయింటిగ్రేషన్ ఆఫ్ లైవ్ లిహుడ్స్.) కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవెలోప్మెంట్ కార్పొరేషన్ సహకారంతో 15 రోజుల టైలరింగ్ శిక్షణను మారేడుమిల్లి యూత్ ట్రైనింగ్ సెంటర్లో ప్రారంభించారు. ఈ శిక్షణ కార్యక్రమం డిసెంబర్ 27, 2025 నుంచి జనవరి 10, 2026 వరకు కొనసాగనుంది. ఈ కార్యక్రమానికి జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అమిత్ బర్దార్ ఆదేశాల మేరకు శ్రీకారం చుట్టారు. ఇప్పటికే 2025 మార్చి నెలలో మొదటి విడతగా సరెండర్ మావోయిస్ట్ కుటుంబాలు, వెనుకబడిన గ్రామాలకు చెందిన 82 మంది గిరిజన మహిళలకు అరుకులో టైలరింగ్ శిక్షణ అందించారు. ఈ శిక్షణ విజయవంతం కావడంతో రెండో విడతగా మారేడుమిల్లి, రంపచోడవరం, గుర్తేడు, వై. రామవరం మండలాలకు చెందిన 105 మంది గిరిజన మహిళలను ఎంపిక చేసి శిక్షణకు హాజరు పరచారు. ఈ కార్యక్రమంలో రంపచోడవరం సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ జి. సాయి ప్రశాంత్, జిల్లా స్కిల్ డెవెలోప్మెంట్ ఆఫీసర్ డి. రోహిణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ జిల్లా పోలీసు శాఖ చేపడుతున్న ఉపాధి అవకాశాలను గిరిజన మహిళలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా, సామాజికంగా ఎదగాలని పిలుపునిచ్చారు. స్వయం ఉపాధితో కుటుంబాభివృద్ధి సాధించడంతో పాటు



తమ ప్రాంతాల అభివృద్ధికి కూడా తోడ్పడాలని సూచించారు. మావోయిస్ట్ ప్రభావంతో వెనుకబడ్డ గిరిజన ప్రాంతాల్లో శాంతి, అభివృద్ధి లక్ష్యంగా జిల్లా పోలీసు శాఖ చేపడుతున్న ఈ 'సరళ్' కార్యక్రమం మహిళల జీవితాల్లో మార్పుకు దారి చూపుతుందని అధికారులు తెలిపారు.


# జిల్లాలో ఎక్కువ బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవాలి,

**అలసత్వం వహించిన వారిపై చర్యలు.**

**పి 4 అంశాలపై జిల్లా నోడల్, స్పెషల్ అధికారులతో సమీక్షా.**

**జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్**

**సామాన్యుడి అస్త్రం అల్లూరి :** జిల్లాలో బంగారు కుటుంబాలను దత్తత తీసుకొని, వారి యొక్క ఆర్థిక పరిస్థితిలు,మౌళిక వసతులు కల్పన, జీవన పరిస్థితిలను మెరుగు పరచాలని జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ సూచించారు. శనివారం క్యాంపు ఆఫీస్ నుండి వర్చువల్ గా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా అధికారులు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, మండలాల ఎంపీడీవోలు, ఎమ్మార్వోలతో ౹ా4 పథకం పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఎక్కువ బంగారు కుటుంబాలను మార్గదర్శి లతో అనుసంధించాలన్నారు. మార్గదర్శిలు దత్తత తీసుకున్న బంగారు కుటుంబాలకు సంబంధించిన సచివాలయాల పరిధిలో అనుసంధాన సమావేశాన్ని ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశాల్లో విజయవంతమైన మార్గదర్శి బంగారు కుటుంబాల అనుసంధాన విజయగాథలను చర్చించాలన్నారు. జిల్లా పరిధిలో ఉన్న ప్రతి సచివాలయం నుండి ౹ా4 పథక విజయగాథలను తయారు చేయాలన్నారు. ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థలు, బంగారు కుటుంబాలను దత్తత తీసుకొనుటలో ముందు ఉండాలన్నారు. గుర్తించిన బంగారు కుటుంబాలకు ఆర్థికపరమైన, ఆర్థికేతరమైనటువంటి అవసరాలను గుర్తించి ప్రతి సచివాలయం పరిధిలో గ్రామ పరిధిలో విలేజి యాక్షన్ ప్లాన్స్ సిద్ధంచేసి ఉంచాలన్నారు. బంగారు కుటుంబాలను దత్తత తీసుకొనుటలో వెనుకబడిన మండలాలు ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పథకం కాబట్టి అధికారులందరూ ప్రత్యేక శ్రద్ధ వహించాలని దత్తత తీసుకోవడం లో పురోగతి సాధించని మండల ప్రత్యేక అధికారులు,మండల అభివృద్ధి అధికారులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఫండ్ అండ్ నీడ్ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నైపుణ్య సామర్థ్యాలు పెంపొందించుటకు, మౌలిక వసతులను కల్పించుటకు, వారి యొక్క ఆరోగ్యం మెరుగుపరుచుటకు చేపట్టవలసిన కార్యక్రమాలపై ప్రతిపాదనలు తయారుచేసి ఫన్ అండ్ నీట్ పోర్టల్ నందు నమోదు చేయాలన్నారు. ౹ా4 పథకం అమలుపరచుటలో ప్రభుత్వం రూపొందించిన



ఎస్ఓపిలను అందరూ తప్పక పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో రంపచోడవరం ఐ టి డి ఏ పిఓ స్మరణ రాజ్, చింతూరు ఐ టి డి ఏ ఇంచార్జ్ పివో శుభం నోక్వాల్ , అసిస్టెంట్ కలెక్టర్ సాహిత్,ఇంచార్జి ఆర్డీవో, పి 4 నోడల్ అధికారి, డిప్యూటీ కలెక్టర్ లోకేశ్వరరావు, డిఆర్డిఏ పిడి వి మురళీ, రహదారులు భవనాల శాఖ ఈఈ బాల సుందర బాబు,గ్రామ వార్డ్ సచివాలయ నోడల్ ఆఫీసర్ పి ఎస్ కుమార్, డిపివో కె.పి. చంద్ర శేఖర్, జిల్లా ప్రణాళిక అధికారి పి. ప్రసాద్, పాడేరు ఐటిడిఏ ఏపివో వెంకటేశ్వర్లు పలువురు మండల ప్రత్యేక అధికారులు, మండల రెవెన్యూ అధికారులు , మండల అభివృద్ధి అధికారులు తదితరులు ఉన్నారు

# బిఆర్ఎస్ వైపు చూస్తున్న రామగుండం ప్రజలు

## బిఆర్ఎస్ పార్టీ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ..

**గోదావరిఖని:** సమస్యలపై పోరాడుతున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి సమక్షంలో పలువురు చేరిక లు.. రామగుండం నియోజకవర్గ ప్రజలు బిఆర్ఎస్ వైపు కెసిఆర్ని ముఖ్యమంత్రిగా ఎప్పుడు చూద్దామా అని ఎదురు చూస్తున్నారు. రామగుండంలో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ చేస్తున్న అరాచకపు పాలన చరమగీతం పాడేందుకు సన్నద్ధులై ఉన్నారని రాష్ట్రంలో కెసిఆర్ ముఖ్యమంత్రిగా చేసేందుకు ఎదురుచూస్తున్నారని బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి పేర్కొన్నారు. గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో శనివారం జరిగిన కార్యక్రమంలో నూతన సంవత్సర క్యాలెండర్ ను హరీష్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజా సమస్యలపై బలంగా పోరాడుతున్న బిఆర్ఎస్ పార్టీ లోకి ఈ ప్రాంత(టిఆర్ఎస్.డి) కార్పొరేషన్ ప్రెసిడెంట్ నీలం బిక్షపతి తదితరులు వ్యాల్ల హరీష్ రెడ్డి సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా హరీష్ రెడ్డి మాట్లాడుతూ... రామగుండంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ప్రజలను మానసికంగా వేధిస్తూ షాపులు ఇండ్లు కూల్చివేస్తూ అరాచక పాలన సాగి స్తున్నారని అన్నారు. రానున్న రోజుల్లో తగిన మూల్యం అధికారులు చెల్లించుకుంటారని, ఇప్పటికే రామగుండం ప్రజలు బిఆర్ఎస్ పార్టీ వైపు, రాష్ట్రంలో కేసీఆర్ ను ముఖ్యమంత్రిగా చూసేందుకు ఎదురుచూస్తున్నారని అన్నారు. రామగుండంలో ఎమ్మెల్యేను చిత్తుగా ఓడించేందుకు ప్రజలు నిర్ణయం తీసుకున్నారని, భవిష్యత్తులో ప్రజా సమస్యలపై మరింత ఉధృతంగా పోరాడేందుకు ప్రజలు సహకరించి కలిసి రావాలని కోరారు. ఇకనుండి రామగుండంలో ఎలాంటి ఆపద వచ్చిన ఏ చిన్న షెడ్డును అభివృద్ధి పేరిట కూల్చివేతకు అధికారులు నంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు తీసుకువచ్చిన నోటీసు ఇవ్వకుండా ఇబ్బంది పరిస్తే ఎదురు తిరగాలని మీకు అండగా న్యాయపరంగా పోరాడేందుకు అండగా నిలుస్తానని హరీష్ రెడ్డి పిలుపునిచ్చారు. ఎక్కడ ఉన్న చిరు వ్యాపారులు సింగరేణి స్థలాల్లో నిర్మయించుకున్నా ఇండ్లు దుకాణాలను తొలగించే అధికారం సింగరేణి కి, మున్సిపల్ అధికారులకు కూడా లేదని అన్నారు. కార్మికులు ఈ ప్రాంత అభివృద్ధి దృష్ట్యా భూమి పొరల్లోకి వెళ్ళి రక్తాన్ని చిందిస్తూ వెనుకాడకుండా దేశానికి వెలుగులు పంచుతున్నారని ఈ ప్రాంత అభివృద్ధికి ఇక్కడి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేసేందుకు బిఆర్ఎస్ పార్టీ సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ అధికార ప్రతినిధి జహీద్ పాషా, మాజీ కార్పొరేటర్లు ఎన్వి రమణారెడ్డి, బొబ్బిలి సతీష్, మెరుగు చంద్రమౌళి, మాజీ ఉప సర్పంచ్ నర్సింగ్, మహిళ ఉద్యమకారిణి పర్ష స్వాతి, యువజన విభాగ అధికార ప్రతినిధి బూరుగు వంశీకృష్ణ, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మడిశెట్టి రవీందర్, అల్లి గణేష్, శ్రీ హరి, బొట్ల పోషం, నీలం భిక్షపతి, నడిపల్లి సాయి, ఎండీ.అతహరుద్దిన్, రహమాన్, గొర్రె నర్సింగ్, గొర్రె శంకర్, యువరాజ్ నేత, ఉదయ్, శ్రీనివాస్ రావు, బొద్దుపల్లి రాజు, మోబిన్, కొండ సురేష్, పోయిల రవి, అనిల్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# విభిన్న ప్రతిభావంతులకు సమాజంలో గౌరవప్రదమైన స్థానం కల్పించాలి.

**ఎబిలిటీ రిహాబిలిటేషన్ సెంటర్ విశాఖపట్నం వారి ద్వారా విభిన్న ప్రతిభావంతులకు ఉపకరణాలు అందజేత**


**జిల్లా కలెక్టర్ ఎస్ దినేష్ కుమార్**



**సామాన్యుడి అస్త్రం అల్లూరి:** విభిన్న ప్రతిభావంతులకు సమాజంలో సముచిత స్థానం కల్పించాలని జిల్లా కలెక్టర్ వారు ఆకాంక్షించారు . శనివారం జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ఎబిలిటీ రిహాబిలిటేషన్ సెంటర్ విశాఖపట్నం వారి ద్వారా పాడేరు మండలం కె కుమ్మర పుట్టు గ్రామానికి చెందిన బి సన్యాసమ్మ వీల్ చైర్, బి శాంతి వీల్ చైర్, కె.విజయ్ కుమారి వారికి కృత్రిమ పాదం ఉపకారణాలు పంపిణీ చేశారు. కుమ్మరి పుట్టు గ్రామానికి చెందిన వినీత( రెండు సంవత్సరాలు) తొందరగా కోలుకోవడానికి జిల్లా కేంద్రం ద్వారా పౌష్టికాహారం, ఫిజియోథెరపీ అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ శారీరక అంగవైకల్యంతో బాధపడుతున్న వారికి కృత్రిమ ఉపకరణాలు, పౌష్టికాహార లోపంతో శారీరక ఎదుగుదల లోపంతో బాధపడుతున్న పిల్లలకు మన పాడేరు జిల్లా కేంద్ర ఆసుపత్రి ప్రాంగణంలో రీ హెబిలిటేషన్ సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తద్వారా శారీరక మానసిక ఎదుగుదల లోపంతో బాధపడుతున్న చిన్నారులకు ఫిజియోథెరపీ, న్యూట్రిషన్ సపోర్టు అందించడం జరుగుతుందన్నారు. విభిన్న ప్రతిభావంతులకు కృత్రిమ ఉపకరణాలు అందించడం జరుగుతుందన్నారు ఈ సేవలను వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎబిలిటీ రిహాబిలిటేషన్ సెంటర్ డైరెక్టర్ యు దిలీప్ పాత్రుడు, కౌన్సిలర్ స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# పాడేరు డిఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన ఆర్.ఆర్.వి.ఎస్ అభిషేక్

**శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యం గంజాయి అక్రమాలపై ఉక్కుపాదం**



సామాన్యుడి అస్త్రం అల్లూరి : అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు సబ్ డివిజన్ డిఎస్పీగా ఆర్.ఆర్.వి.ఎస్ అభిషేక్ బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయన పాడేరు సబ్ డివిజన్ పరిధిలో శాంతిభద్రతలను కాపాడడమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తామని స్పష్టం చేశారు. మహిళలు, చిన్నారుల పట్ల నేరాలకు ఎలాంటి అవకాశం లేకుండా కఠిన చర్యలు తీసుకుంటామని, ఇటువంటి ఘటనలను అరికట్టేందుకు పోలీసు యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా ఉంటుందని తెలిపారు. ప్రజల భద్రతే పోలీసు శాఖ ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. అదేవిధంగా గంజాయి సాగు, రవాణా, అక్రమ వ్యాపారాలపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. చట్టాన్ని ఉల్లంఘించే వారిపై ఎలాంటి ఉపేక్ష లేకుండా కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. గిరిజన ప్రాంతాల్లో అక్రమ కార్యకలాపాలను పూర్తిగా నిర్మూలించడమే లక్ష్యంగా కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. పోలీసుప్రజల మధ్య స్నేహపూర్వక వాతావరణం ఏర్పడేలా చర్యలు తీసుకుంటామని, ప్రజలు తమ సమస్యలను నిర్భయంగా పోలీసులకు తెలియజేయాలని ఆయన కోరారు. శాంతియుత వాతావరణంతో పాటు నేరరహిత పాడేరు సబ్ డివిజన్ నిర్మాణమే లక్ష్యంగా ముందుకు సాగుతామని డిఎస్పీ అభిషేక్ తెలిపారు.

# రెండేళ్లకే కాంగ్రెస్ ప్రభుత్వంపై తిరుగుబాటు మొదలైంది : కేటీఆర్

**మహబూబాబాద్ :** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లే అయినా అప్పుడే తిరుగుబాటు మొదలైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఇవాళ మహబూబాబాద్లో జరిగిన బీఆర్ఎస్ సర్పంచుల సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల్లో గెలిచిన వారికి, స్వల్ప తేడాతో ఓడిన వారికి, పార్టీ కార్యకర్తలకు అభినందనలు తెలియజేశారు.కార్యక్రమంలో మాట్లాడుతూ కేటీఆర్ ఏమన్నారో ఆయన మాటల్లోనే.. 'బీఆర్ఎస్ పార్టీ తరఫున గెలిచిన గౌరవ సర్పంచ్లు, వార్డు మెంబర్లకు శుభాకాంక్షలు. గెలిచిన వారికేగాక అధికార పార్టీ డబ్బును, ఆగడాలను ఎదిరించి తక్కువ ఓట్ల తేడాతో ఓడిన బీఆర్ఎస్ తరఫు సర్పంచ్ అభ్యర్థులకు కూడా అభినందనలు తెలియజేస్తున్నా. బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపుకోసం అలుపెరగకుండా కృషిచేసిన కార్యకర్తలకు కూడా నా అభినందనలు. సాధారణంగా సర్పంచ్ ఎన్నికలకు, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు అధికార పార్టీకి అనుకూలంగానే ఫలితాలు వస్తాయి. అధికార పార్టీకి ఓటస్తే తమ ప్రాంతంలో అభివృద్ధి జరుగుతుందని ఓటర్లు ఆలోచిస్తారు. కానీ ఇయ్యాల తెలంగాణ రాష్ట్రంలో పరిస్థితి అందుకు భిన్నంగా ఉన్నది. కాంగ్రెస్ పార్టీకి ధీటుగా బీఆర్ఎస్ తరఫు అభ్యర్థులు కూడా విజయాలు సాధించారు' అన్నారు.'సర్పంచ్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధికారాన్ని అడ్డంపెట్టుకుని తిమ్మినిబమ్మిని చేసే ప్రయత్నం చేసింది. స్వల్ప తేడాతో బీఆర్ఎస్ గెలిచిన చోట్ల రీ కౌంటింగ్ పేరు చెప్పి ఫలితాలను తారుమారు చేసింద్రు. కొన్ని ప్రాంతాల్లో ముందుగా బీఆర్ఎస్ గెలిచినట్లు చెప్పి.. తర్వాత కాంగ్రెస్ గెలిచినట్లు ప్రకటించారు. ఒక్క మహబూబాబాద్ జిల్లాలోనే కాదు, దాదాపు అన్ని జిల్లాల్లో ఇలాంటివి జరిగాయి.

# వేధింపులు వారి డ్రెస్సింగ్ వల్ల కాదు.. మగవాడి క్రూరత్వం వల్ల

**ఆడపిల్లలకి నేనెప్పుడు అండగా ఉంటా :నాగబాబు**

**హైదరాబాద్ :** గత మూడు రోజులుగా సోషల్ మీడియాలో హాట్ టాపిక్గా మారిన హీరో శివాజీ వ్యాఖ్యలు తీవ్ర చర్చకు దారి తీసిన విషయం తెలిసిందే. హీరోయిన్ల డ్రెస్సింగ్ సెన్స్పై శివాజీ చేసిన కామెంట్స్పై ఇప్పటికే ఆయన క్షమాపణలు చెప్పినా, ఈ వివాదం మాత్రం ఇంకా చల్లారలేదు. తాజాగా జనసేన నేత, నటుడు నాగబాబు ఈ అంశంపై ఘాటుగా స్పందిస్తూ శివాజీ వ్యాఖ్యలను తీవ్రంగా తప్పుబట్టారు. వీడియో ద్వారా స్పందించిన నాగబాబు, మహిళలు మోడ్రన్ డ్రెస్ ధరించడం వారి వ్యక్తిగత హక్కు అని స్పష్టం చేశారు.

# చస్తుంటేే చూస్తారా.. రోడ్డు బాగు చేస్తారా..!

షాద్ నగర్ పట్టణ చౌరస్తాపై యువకుడి "అర్ధనగ్న" ప్రదర్శన..

చౌరస్తాను విస్తరించే వరకు ఆందోళన తప్పదని హెచ్చరిక

ప్రాణాలు పోతుంటే వేడుక చూస్తారా

అధికారుల తీరుపై ఆగ్రహం

పనులు ప్రారంభించకుంటే ఆందోళన మరింత ఉధృతం

ఒంటరిగానే ఉద్యమిస్తున్న ఆర్ఎన్ రాము

**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్ :** ప్రమాదాలు జరుగుతున్నాయి.. ప్రాణాలు పోతున్నాయి.. రోడ్డును బాగు చేస్తారా.. లేకుంటే ఇలాగే వేడుక చూస్తారు.. అంటూ ఒక యువకుడు ఘాటుగా ప్రశ్నిస్తున్నాడు.. ఒంటరి పోరాటం చేస్తూ ప్రభుత్వానికి సవాలు విసురుతున్నాడు.. రెండు రోజుల క్రితం పట్టణ కూడలిపై ఒంటరిగా ఉద్యమించిన ఆర్ ఎన్ రాము శనివారం మరో అడుగు ముందుకు వేశాడు. పట్టణ కూడలిపై ఫ్లక్కార్డులు ప్రదర్శిస్తూ అర్ధనగ్న ప్రదర్శనకు దిగాడు. పట్టణ కూడలిపై రోడ్డు విస్తరణ లేక ప్రాణాలు పోతున్నాయని, ఎంతమంది ప్రాణాలు తీసుకుంటే ఈ రహదారిని బాగు చేస్తారో అధికారులు చెప్పాలని ప్రశ్నించాడు. పట్టణానికి చెందిన తండ్రి, కూతురు మచ్చేందర్, మైత్రిలు గత జులై 26వ తేదీన నడి చౌరస్తాలో రోడ్డు ప్రమాదానికి గురై మరణించారని గుర్తు చేశారు. చాలామంది క్షతగాత్రులై వికలాంగులుగా మారారని పేర్కొన్నారు. ఇంత జరుగుతున్న స్థానిక మున్సిపాలిటీ అధికారులు గాని, ఇతర ఏ శాఖల అధికారులు కానీ స్పందించడం లేదని ధ్వజమెత్తారు. ప్రభుత్వ కార్యాలయాల చుట్టు ఎన్నిసార్లు తిరిగిన పనులు జరగడం లేదన్నారు. త్వరలో రోడ్డు విస్తరణ పనులు ప్రారంభించక పోతే ఆందోళనలను మరింత ఉధృతం చేస్తానని ఆయన హెచ్చరించాడు. ఆందోళనలో అర్థం ఉంది.. ఆర్ ఎన్ రాము చేస్తున్న ఆందోళనలో అర్థముందని పట్టణానికి చెందిన తయ్యబ్, భుజంగ రెడ్డి అన్నారు. రాము ఆందోళన పై ఆయన స్పందిస్తూ పట్టణ కూడలి ప్రమాదాలకు నిలయంగా మారిందని, పలు ప్రమాదాలు జరుగుతున్న అధికారులు




స్పందించడం లేదని అన్నారు. ఇది మంచి పద్ధతి కాదని వెంటనే రోడ్డును విస్తరించాలని ఆయన డిమాండ్ చేశారు. మరో పట్టణవాసి స్పందిస్తూ ఒక్కసారి సిగ్నల్ పడితే వందలాది వాహనాలు నిలిచిపోతాయని, ఈ వాహనాలన్నీ ఒక్కసారిగా ప్రయాణించిన నేపథ్యంలో ప్రమాదాలు జరిగేందుకు ఆస్కారం ఉందని అన్నారు. అధికారులు ఇకనైనా స్పందించి ఈ రహదారిని బాగు చేస్తే ప్రమాదాల నివారణ సాధ్యపడుతుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు..

## హజ్రత్ ఖాజా గరీబ్ నవాజ్ ఆశీస్సులు అందరిపై ఉండాలి

షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

హజ్రత్ ఖాజా గరీబ్ నవాజ్ దర్గాకు చాదర్ సమర్పణ



**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్ :** భక్తులపై ప్రజలందరిపై హజ్రత్ ఖాజా గరీబ్ నవాజ్ ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. ప్రముఖ పుణ్యక్షేత్రం అజ్మీర్ లోని హజ్రత్ ఖాజా గరీబ్ నవాజ్ ఉర్సు ఉత్సవాల సందర్భంగా భక్తులు స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను కలుసుకున్నారు. ఉర్సు ఉత్సవాల సందర్భంగా హజ్రత్ ఖాజా గరీబ్ నవాజ్ దర్గా కోసం చాదర్ ను భక్తుల సమక్షంలో సమర్పించారు. ఈ చాదర్ ఉర్సు ఉత్సవాల సందర్భంగా అజ్మీర్ దర్గాకు తీసుకు వెళ్తున్నట్లు నిర్వాహకులు సయ్యద్ హబీబ్, మహమ్మద్ హమీద్, జాంగిర్ సయ్యద్ షబ్బీర్ తదితరులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మైనార్టీ నాయకులు ముబారక్ అలీఖాన్ తదితరులు పాల్గొన్నారు..

## అతిథి గురుకుల అనాధ ఆశ్రమం మరియు రాజరాజేశ్వరి ఆశ్రమంల్లో

అన్నదాన కార్యక్రమం

కర్రె రమేశ్ జ్యోతి కుమార్తె అభిజ్ఞ పుట్టినరోజు సందర్భంగా



**సామాన్యుడి అస్త్రం జనగామ** దసింగరాజుపల్లి గ్రామానికి చెందిన కర్రె రమేశ్ జ్యోతి కుమార్తె అభిజ్ఞ పుట్టినరోజు సందర్భంగా జనగామ జిల్లా కేంద్రంలోని అతిథి గురుకుల అనాధ ఆశ్రమం మరియు రాజరాజేశ్వరి ఆశ్రమంల్లో పవన్ కళ్యాణ్ హెల్పింగ్ పీపుల్స్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం పండ్ల పంపిణీ కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ పుట్టినరోజును చిన్నారుల మధ్య జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉంది. వారికి అన్నదానం చేయడం మనసుకు తృప్తినిచ్చింది అని పేర్కొన్నారు ఆశ్రమ నిర్వాహకులు అందించిన ఆదరణకు కృతజ్ఞతలు తెలిపారు సేవా కార్యక్రమాలకు స్ఫూర్తిగా నిలుస్తున్న పవన్ కళ్యాణ్ హెల్పింగ్ పీపుల్స్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జోగు భాస్కర్, నరేంద్ర పవన్, కర్రె రాజశేఖర్, ఉమేష్. జోగు ఉదయ్, అభి, శంకర్, అశోక్, నరేంద్ర పవన్, తదితరులు పాల్గొన్నారు పవన్‌కళ్యాణ్ హెల్పింగ్ పీపుల్స్ జనగామ జిల్లా మానవ సేవే మాధవ సేవ.

## షాద్ నగర్ లో వరి ధాన్యం ట్రాక్టర్ బోల్తా..

ధాన్యం లిఫ్ట్ చేసి.. ట్రాలీ షిఫ్ట్ చేసి ట్రాఫిక్ లైన్ క్లియర్ చేశారు..

శబాష్ పోలీస్ అన్న అంటూ ప్రశంసలు..

**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్ :** షాద్ నగర్ పట్టణంలో ఊహించని విధంగా టైరు పేలి వడ్ల లోడుతో వెళుతున్న ట్రాక్టర్ బోల్తా పడిన ఘటన షాద్ నగర్ మహబూబ్ నగర్ పాత జాతీయ రహదారిపై వెలుగు చూసింది. అనుకోని హఠాత్పరిణామం యొక్క విషయం తెలుసుకున్న ట్రాఫిక్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకున్నారు. నగరంలో ట్రాఫిక్కు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వ్యవహారాన్ని చక్కబెడుతూ వడ్ల బస్తాలను డీసీఎం లోకి ఎక్కించే ప్రయత్నంలో తమ వంతు సహాయ సహకారాలు అందించి "శభాష్ పోలీస్" అన్న అంటూ అటుగా వెళుతున్న జనం ప్రశంసలందుకున్నారు. సుమారు గంట మెరగా సాగుతున్న వ్యవహారంలో లేబర్ను రప్పించి సమస్య పరిష్కరించే ప్రయత్నం చేశారు. మోత్కూర్ నుంచి షాద్ నగర్ వ్యవసాయం మార్కెట్ కు వరి ధాన్యాన్ని తరలించే క్రమంలో చోటుచేసుకున్న



అనుకోని సంఘటనతో పెను ప్రమాదం తప్పినట్లయింది అంటూ పాదాచార్యులు పేర్కొనడం విశేషం. చూడాలి మరి డీసీఎం లో వరి ధాన్యాన్ని లిఫ్ట్ చేస్తూ జెసిబి సహకారంతో ట్రాక్టర్ ట్రాలీని షిఫ్ట్ చేసి ట్రాఫిక్ క్లియరెన్స్ ఎంతో చాకచక్యంగా వ్యవహారాలు చక్కబెట్టిన ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ జితేందర్ రెడ్డి మరియు సహచర సిబ్బంది తీరు అద్భుతం అంటూ అక్కడున్నవారు ప్రశంసించడం విశేషం..

## అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా ఆసుపత్రి వద్ద అన్న సమర్పణ కార్యక్రమం

జనగామ జిల్లా ట్రాన్స్ జెండర్స్ అధ్యక్షురాలు

ఓరుగంటి ఉష పుట్టినరోజు సందర్భంగా



**సామాన్యుడి అస్త్రం జనగామ** జనగామ జిల్లా ట్రాన్స్ జెండర్స్ అధ్యక్షురాలు ఓరుగంటి ఉష పుట్టినరోజు సందర్భంగా జనగామ జిల్లా ట్రాన్స్ జెండర్స్ అధ్యక్షురాలు ఓరుగంటి ఉష పుట్టినరోజు సందర్భంగా జనగామ జిల్లా ఆసుపత్రి వద్ద వైద్యం కోసం వచ్చిన ప్రజలకు మహా అన్నసమర్పణ నిర్వహించి ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకున్నారు ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ప్రధాన కార్యదర్శి వంగ భీమ్ రాజుమాట్లాడుతూ ఈరోజు పుట్టినరోజు జరుపుకుంటున్న జనగామ జిల్లా ట్రాన్స్ జెండర్స్ ఓరుగంటి ఉష కి జనగామ అమ్మ ఫౌండేషన్ టీం తరపున జన్మదిన శుభాకాంక్షలు జనగామ అమ్మ ఫౌండేషన్ ఆలోచన ఆశయంలో ఈరోజు జనగామ జిల్లా ఆస్పత్రి వద్ద అన్న సమర్పణ చేసి మానవత్వాన్ని చాటుకున్నారుప్రతి ఒక్కరూ సామాజిక సేవా కార్యక్రమాలలో ప్రజలు యువత నిరుపేద కుటుంబాలకు నిరాశ్రయులకు అనాధలకు అండగా నిలిచేందుకు మీ మీ గ్రామ స్థాయి మండల స్థాయి నియోజకవర్గస్థాయిలో ప్రజలు యువత ఒకే తాటిపై వచ్చి కలిసికట్టుగా సామాజిక సేవా కార్యక్రమంలో భాగస్వాములై నిరాశ్రయులకు అనాధలకు అండగా నిలువాలని ప్రజలకు పిలుపునిచ్చారు ఈ సేవ కార్యక్రమంలో జనగామ అమ్మ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ కొయ్యడ రవి,పండగ నరేష్,బోట్ల సాయి,ఎర్రం శివ,మద్దెల కార్తీక్, గొడిశాల శివరామకృష్ణ,మహమ్మద్ అఫ్రోజ్, గుర్రం అనిల్ ,మహమ్మద్ యాకుబ్, శ్రీను,మరియు తదితరులు పాల్గొన్నారు

## మీడియా అక్రిడిటేషన్ జీవో 252 ను సవరించాలి చిన్నపత్రికలపై జరుగుతున్న కుట్రను అరికట్టాలి

డెస్క్ జర్నలిస్టులకు కూడా అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలి

**సామాన్యుడి అస్త్రం జనగామ** జనగామ: రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన మీడియా అక్రిడిటేషన్ జీవో ఎం.ఎస్. నెం. 252 (జి . వో . ఎంఎస్ .నెం. 252) లోని లోపాలను సవరించాలని, గ్రామీణ జర్నలిస్టులకు మరియు చిన్న పత్రికలకు జరుగుతున్న అన్యాయాన్ని అరికట్టాలని,డెస్క్ జర్నలిస్టులకు మీడియా కార్డుల పేరిట జరుగుతున్న కుట్రలను అడ్డుకోవాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ జనగామ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఉప్పలంచి నరేందర్ ఆధ్వర్యంలో శనివారం జనగామ కలెక్టరేట్ లో అడిషనల్ కలెక్టర్ పింకేష్ కుమార్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. జర్నలిస్టుల సంక్షేమానికి గొడ్డలిపెట్టుగా మారిన జీవో నెం. 252ను సవరించాలని కోరారు. విలేకరులు, చిన్న పత్రికల ప్రతినిధుల పొట్టకొట్టేలా ఉన్న ఈ జీవోలోని నిబంధనలను ఎత్తివేయాలన్నారు. డెస్కుర్నలిస్టులు, వర్కింగ్జర్నలిస్టులకు వేర్వేరు కార్డులంటూ విభజించు పాలించు విధానాన్ని మానుకోవాలన్నారు. జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీలో టీఎస్జేయూకు



ప్రాధాన్యత కల్పించాలని కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన అడిషనల్ కలెక్టర్ పింకేష్ కుమార్ ఈ విషయాన్ని కలెక్టర్, మంత్రి పొంగులేటి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గన్ను కార్తిక్, ఉపాధ్యక్షుడు గంగిశెట్టి మహేష్కుమార్, గౌరవ అధ్యక్షుడు మాదంశెట్టి శివకుమార్, కార్యనిర్వాహక కార్యదర్శి తుంగ కౌశిక్, కార్యవర్గసభ్యుడు అఫ్రోజ్ పాల్గొన్నారు.

## ముక్కోటి ఏకాదశి మహోత్సవాలకు ఘన ఆహ్వానం



**సామాన్యుడి అస్త్రం ఇల్లందకుంట** :కాంగ్రెస్ పార్టీ ప్రముఖులకు ఆహ్వాన పత్రికలు అందజేసిన ఇల్లంతకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు ఇల్లంతకుంట మండలంలోని ప్రసిద్ధ శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో ఈ నెల 30న నిర్వహించనున్న ముక్కోటి (వైకుంఠ) ఏకాదశి మహోత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. ఈ మహోత్సవాలకు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రముఖులను ఆలయ చైర్మన్ ఇంగిలే రామారావు మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపెల్లి సత్యనారాయణ, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేష్‌లను జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కలిసిన ఆలయ చైర్మన్ ఇంగిలే రామారావు శాలువాలతో సన్మానించి, శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం మేమెంటోలు, ఆహ్వాన పత్రికలను అందజేశారు. ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు, వైకుంఠ ద్వార దర్శనం, ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ పవిత్ర కార్యక్రమాలకు ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి కృపకు పాత్రులవ్వాలని కోరారు. ఈ సందర్భంగా తిరుపతి దేవస్థానం ప్రసాదంగా లడ్డును కూడా కాంగ్రెస్ పార్టీ ప్రముఖులకు ఆలయ చైర్మన్ అందజేశారు. ఆలయంలో నిర్వహించనున్న ముక్కోటి ఏకాదశి వేడుకలు భక్తులకు ఆధ్యాత్మికానందాన్ని కలిగించేలా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు గోడిషాల పరమేష్, ఎడ్ల కిషన్ రెడ్డి, గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ముక్కోటి ఏకాదశి వేడుకలను భక్తిశ్రద్ధలతో, సంప్రదాయబద్ధంగా, ఘనంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తోందని ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ ఇంగిలే రామారావు వెల్లడించారు

## ఇల్లందకుంట ప్రధాన రహదారిపై డివైడర్ పై మొక్కలుడ ప్రమాదాలకు ఆహ్వానం



**సామాన్యుడి అస్త్రం ఇల్లందకుంట:** ఇల్లంతకుంట పట్టణ ప్రధాన రహదారిపై డివైడర్ మధ్యలో సుందరీకరణలో భాగంగా నాటిన మొక్కలు సరైన నిర్వహణ లేకపోవడంతో వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయి. డివైడర్ మధ్యలోని మొక్కలతో పాటు రోడ్డుపక్కల నాటిన మొక్కలు నియంత్రణ లేకుండా విస్తరించి రహదారి వైపు పెరిగి వాహనాలను తాకుతున్న పరిస్థితి నెలకొంది.దప్రత్యేకించి మలుపులు (టర్నింగ్‌లు) ఉన్న ప్రాంతాల్లో ముందుగా వెళ్లే వాహనాలు స్పష్టంగా కనిపించకపోవడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యతో తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నట్లు తెలిపారు. రోజురోజుకు ట్రాఫిక్ పెరుగుతున్న నేపథ్యంలో ఇలాంటి నిర్లక్ష్యం రోడ్డు ప్రమాదాలకు దారితీసే ప్రమాదం ఉందని స్థానికులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో మొక్కలు రోడ్డుపైకి రావడం వల్ల వాహనాలు అదుపు తప్పే పరిస్థితులు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు. ఇటీవల బాధ్యతలు చేపట్టిన నూతన పాలక మండలి ఈ సమస్యపై వెంటనే స్పందించి, రోడ్డుకు ఆటంకంగా మారిన డివైడర్ మధ్యలోని మొక్కలు మరియు రోడ్డు పక్కల విస్తరించిన కొమ్మలను సకాలంలో తొలగించాలని వాహనదారులు, స్థానిక ప్రజలు కోరుతున్నారు. ప్రజల భద్రతను దృష్టిలో పెట్టుకొని తక్షణ చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు

## భగత్ సింగ్ నగర్‌లో నూతన వాటర్ ట్యాంక్ పనుల పరిశీలన

ప్రజలకు త్వరలో శాశ్వత తాగునీటి పరిష్కారం



**సామాన్యుడి అస్త్రం మణుగూరు:** మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని భగత్ సింగ్ నగర్లో ప్రజలు దీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారంగా, రూ.2 కోట్ల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న వాటర్ ట్యాంక్ పనులను పినపాక శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వర్లు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడుతూ, ఈ నిర్మాణ పనులు ఎక్కడా నిర్లక్ష్యం లేకుండా, నాణ్యత ప్రమాణాలకు పూర్తిగా కట్టుబడి చేపట్టాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజల ఆరోగ్యం, భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని పనుల్లో వేగం పెంచి, నిర్దేశిత గడువులోనే పూర్తి చేయాలని సూచించారు. భగత్ సింగ్ నగర్‌తో పాటు పరిసర కాలనీల ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు నిరంతరం అందేలా ఈ వాటర్ ట్యాంక్ ఉపయోగపడుతుందని పేర్కొంటూ, తాగునీటి సమస్యపై ఇక ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో అధికారులు పనిచేయాలని ఆదేశించారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా, మౌలిక వసతుల అభివృద్ధిలో రాజీ లేకుండా ముందుకు సాగుతున్న పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు. నియోజకవర్గ అభివృద్ధికి బలమైన పునాదులు వెయ్యాలని స్థానికులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో డిఈ పబ్లిక్ హెల్త్ డిపార్ట్మెంట్ వి.శ్రీనివాస రావు, ఆర్డబ్ల్యూఈ ఏఈ అరుంధతి, మణుగూరు మున్సిపల్ కమిషనర్ ప్రసాద్, టౌన్ అధ్యక్షుడు శివ సైదులు, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తరుణ్ రెడ్డి, మైనార్టీ అధ్యక్షుడు రహీం పాషా, మండల ముఖ్య నాయకులు, మున్సిపాలిటీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# జామ పండ్లు వీరికి యమ డేంజర్!

శీతాకాలంలో లభించే సీజనల్ పండ్లలో జామపండ్లు ముందు వరుసలో ఉంటాయి. ఇవి రుచికి మాత్రమేకాదు ఆరోగ్యానికి ఎంతో ప్రయోజనకరంగా ఉంటాయి. ఈ కాలంలో జామపండు సహజంగా పండి తాజాగా ఉంటాయి. దీంతో ఇందులో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది.  శీతాకాలంలో లభించే సీజనల్ పండ్లలో జామపండ్లు ముందు వరుసలో ఉంటాయి. ఇవి రుచికి మాత్రమేకాదు ఆరోగ్యానికి ఎంతో ప్రయోజనకరంగా ఉంటాయి. ఈ కాలంలో జామపండు సహజంగా పండి తాజాగా ఉంటాయి. దీంతో ఇందులో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. జామ తినడం వల్ల రోగనిరోధక శక్తిని పెంచుతుంది. జలుబు, దగ్గును నివారిస్తుంది. జామకాయల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. జామకాయలో నీటి శాతం అధికంగా ఉంటుంది. ఇది నిర్జలీకరణాన్ని నివారిస్తుంది. ఎన్ని లాభాల ఉన్ననప్పటికీ కొంతమందికి శీతాకాలంలో జామ పండ్లు మేలు కంటే హాని ఎక్కువ తలపెడతాయి. అలాంటి వారు వీటికి దూరంగా ఉండటం మంచిది. జామపండులో ఫైబర్ అధికంగా ఉంటుంది. అందువల్ల వీటిని అధికంగా తింటే విరేచనాలు, కడుపు నొప్పిని పెంచుతుంది. ముఖ్యంగా చల్లగా ఉండే వాతావరణంలో జామపండు తినడం వల్ల గొంతులో అసౌకర్యం పెరుగుతుంది. అలాగే జీర్ణశక్తి తక్కువగా ఉన్నవారు జామపండును ఎక్కువగా తినకూడదు. ముఖ్యంగా సాయంత్రం లేదా రాత్రి సమయంలో జామపండ్లను అస్సలు తినకూడదు. కడుపులో గ్యాస్, ఆమ్లత్వంతో బాధపడేవారు కూడా ఎక్కువగా జామపండు తినకూడదు. ఈ సమస్య ఉన్నవారు జామ విత్తనాలను తొలగించి తినడం మంచిది. లేకుంటే కడుపు నొప్పి వస్తుంది. డయాబెటిస్ ఉన్నవారు కూడా జామపండ్లను ఎక్కువగా తినకూడదు. అలాగని పూర్తిగా మానేయకూడదు. మితంగా తినవచ్చు. ముఖ్యంగా మీకు ఏవైనా ఆరోగ్య సమస్యలు ఉంటే వైద్యుడిని సంప్రదించిన తర్వాతే జామ పండ్లు తినాలి.

# ఖర్జూరాలు.. వంధ్యత్వానికి చెక్!




చలికాలంలో ఖర్జూరాలు రోగనిరోధక శక్తిని పెంచి, శరీరానికి వెచ్చదనాన్ని అందిస్తాయి. నెయ్యిలో వేయించిన లేదా కాల్చిన ఖర్జూరాలతో అద్భుతమైన ఆరోగ్య లాభాలు ఉన్నాయి. రాత్రి పడుకునే ముందు గోరువెచ్చని పాలతో తీసుకోవడం ఉత్తమం. వీటిని రెగ్యులర్‌గా తీసుకోవడం వల్ల పురుషులు, మహిళలకు కలిగే ప్రయోజనాలు. చలికాలం వచ్చిందంటే చాలు.. వాతావరణంలో మార్పుల వల్ల మన రోగనిరోధక శక్తి తగ్గుతుంటుంది. అందుకే ఈ సీజన్‌లో ఆహారం విషయంలో అదనపు జాగ్రత్తలు తీసుకోవాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా చలికాలంలో శరీరానికి వెచ్చదనాన్ని, శక్తిని ఇచ్చే డ్రై ఫ్రూట్స్ తీసుకోవడం ఎంతో మేలు. వీటిలో ఖర్జూరాలు అత్యంత కీలకమైనవి. అయితే ఖర్జూరాలను సాధారణంగా తినడం కంటే నెయ్యిలో లేదా నేరుగా వేయించి తినడం వల్ల రెట్టింపు ప్రయోజనాలు ఉంటాయని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. ఢిల్లీకి చెందిన ప్రముఖ ఆయుర్వేద నిపుణుడు డాక్టర్ చంచల్ శర్మ అభిప్రాయం ప్రకారం.. కాల్చిన ఖర్జూరాలు శరీర ఉష్ణోగ్రతను సమతుల్యంగా ఉంచడంలో సహాయపడతాయి. ఖర్జూరాల్లో ఉండే ఐరన్, ఖనిజాలు మహిళల్లో హార్మోన్ల స్థాయిలను నియంత్రిస్తాయి. ఇవి మహిళల్లో అండోత్సర్గము ప్రక్రియ సజావుగా సాగడానికి తోడ్పడతాయి, తద్వారా గర్భధారణ అవకాశాలు మెరుగుపడతాయి. పురుషుల్లో సంతానోత్పత్తి సామర్థ్యాన్ని పెంచడంలో కాల్చిన ఖర్జూరాలు అద్భుతంగా పనిచేస్తాయి. ఇవి స్పెర్మ్ నాణ్యతను పెంచి వంధ్యత్వ సమస్యలను దూరం చేస్తాయి. శరీరం రాత్రిపూట తనను తాను మరమ్మతు చేసుకుంటుంది. కాబట్టి రాత్రి పడుకునే ముందు కాల్చిన ఖర్జూరాలను తీసుకోవడం ఉత్తమమని నిపుణులు సూచిస్తున్నారు. ఖర్జూరాలను దోరగా వేయించి, గోరువెచ్చని పాలతో కలిపి తీసుకుంటే పూర్తిస్థాయి పోషకాలు అందుతాయి.ఖర్జూరాలు ఆరోగ్యానికి మంచివే అయినప్పటికీ, అందరికీ సెట్ కాకపోవచ్చు. డాక్టర్ చంచల్ శర్మ హెచ్చరిక ప్రకారం.. ఈ క్రింది సమస్యలు ఉన్నవారు వీటిని తినకపోవడమే మంచిది షుగర్ లెవల్స్ అదుపులో లేని వారు ఖర్జూరాలకు దూరంగా ఉండాలి. లివర్ వ్యాధులు ఉన్నవారు వైద్యుని సలహా మేరకే తీసుకోవాలి.

# మొలకెత్తిన ఉల్లిపాయలు తినొచ్చా?



దాదాపు ప్రతి ఇంటి వంటగదిలో ఉల్లిపాయలు కనిపిస్తాయి. శాఖాహారుల నుంచి మాంసాహారుల వరకు అందరూ ఉల్లిపాయలు తింటారు. ఎందుకంటే ఉల్లిపాయలు లేకుండా ఏ వంట పూర్తికాదు. అంతేకాదు ఇవి లేనితే వంటలకు రుచి కూడా రాదు. దాదాపు ప్రతి ఇంటి వంటగదిలో ఉల్లిపాయలు కనిపిస్తాయి. శాఖాహారుల నుంచి మాంసాహారుల వరకు అందరూ ఉల్లిపాయలు తింటారు. ఎందుకంటే ఉల్లిపాయలు లేకుండా ఏ వంట పూర్తికాదు. అంతేకాదు ఇవి లేనితే వంటలకు రుచి కూడా రాదు. అందుకే చాలా మంది వీటిని అధిక మొత్తంలో మార్కెట్లో కొనుగోలు చేసి ఇంట్లో నిల్వ చేసుకుంటూ ఉంటారు. కానీ ఎక్కువ రోజులు నిల్వ ఉంచడం వల్ల ఉల్లి మొలకెత్తడం చూస్తూనే ఉంటాం. ఇలా మొలకెత్తిన ఉల్లిని తినడం సురక్షితమేనా అనే సందేహం చాలా మందికి ఉంటుంది. ఈ విధంగా మొలకెత్తిన ఉల్లిపాయలను తినకూడదని కొందరు భావిస్తుంటారు. కానీ మరికొందరు మాత్రం మొలకెత్తిన ఉల్లి ఆరోగ్యానికి చాలా మంచిదని, దీనిని తినడంలో ఎటువంటి సమస్య లేదని చెబుతున్నారు.  నిల్వ ఉల్లిపాయలకు వచ్చే పచ్చి మొలకలు విషపూరితమైనవి కావు. నిజానికి ఉల్లిపాయ పాతబడి కొంత తేమను పొందినప్పుడు అది మళ్ళీ మొలకెత్తడం ప్రారంభమవుతుంది. రోజులు గడిచేకొద్దీ దాని నుంచి పచ్చని ఆకు ఉద్భవిస్తాయి. ఈ ఆకులు తినడం ఆరోగ్యానికి మంచిది. భయపడాల్సిన అవసరం లేదని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. కానీ ఉల్లిపాయలు తినడానికి సురక్షితమే అయినప్పటికీ వాటి లక్షణాలలో కొన్ని మార్పులు సంభవిస్తాయి. ఉల్లిపాయలు మొలకెత్తినప్పుడు, లోపలి భాగం కొద్దిగా మృదువుగా, లేతగా మారుతుంది. ఈ ఉల్లిపాయలు సాధారణ ఉల్లిపాయల మాదిరిగా రుచిగా ఉండకపోవచ్చు. వాటికి కొంచెం చేదు రుచి ఉంటుంది. మీరు వంట చేసేటప్పుడు మొలకలను కోసి సలాడ్లు వంటి ఇతర ఆహారాలలో వాడవచ్చు. వాటిలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. వాటిని తినడం ఆరోగ్యానికి కూడా మంచిది. కానీ మొలకెత్తిన ఉల్లిపాయ నొక్కినప్పుడు చాలా మృదువుగా లేదా పొడిగా ఉంటే, అలాగే వాటిపై నల్ల మచ్చలు ఉంటే అలాంటి వాటిని ఉపయోగించవద్దు. ఇటువంటి ఉల్లిపాయలు ఆరోగ్యానికి ప్రమాదకరమని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.

# మార్నింగ్ వాక్‌కు వెళ్తున్నారా..!



మండుటెండలైనా, చినుకులు పడుతున్నా లేదా గజగజ వణికించే చలికాలమైనా.. ఉదయం పూట నడక అనేది ఒక అద్భుతమైన వ్యాయామం. ప్రకృతి ఒడిలో, స్వచ్ఛమైన గాలి పీలుస్తూ నడవడం వల్ల మనసు ప్రశాంతంగా ఉండటమే కాకుండా ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది. అయితే చాలామంది ఉత్సాహంగా నడకనైతే ప్రారంభిస్తారు కానీ తెలియక కొన్ని చిన్న తప్పులు చేస్తుంటారు. ఈ పొరపాట్లు మీ ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉంది. నీరు తాగకుండా వెళ్లడం: చాలామంది నిద్రలేవగానే ఏమీ తాగకుండానే వాకింగ్‌కు వెళ్తుంటారు. రాత్రంతా నిద్రపోవడం వల్ల ఉదయం సమయానికి మన శరీరం సహజంగానే కొంత డీహైడ్రేషన్‌కు గురై ఉంటుంది. ఈ స్థితిలో నీళ్లు తాగకుండా నడిస్తే కండరాల తిమ్మిర్లు, తలతిరగడం, తీవ్రమైన అలసట వస్తుంది. వాకింగ్‌కు వెళ్లడానికి 15-20 నిమిషాల ముందే కనీసం ఒక గ్లాసు గోరువెచ్చని నీటిని తాగడం అలవాటు చేసుకోండి. వార్మప్: నేరుగా నడక మొదలుపెట్టడం వల్ల కీళ్లు, కండరాలపై అదనపు ఒత్తిడి పడుతుంది. ముఖ్యంగా చలికాలంలో కండరాలు బిగుతుగా ఉంటాయి. వార్మప్ చేయకుండా నడిస్తే గాయాలయ్యే ప్రమాదం ఉంది. నడక ప్రారంభించే ముందు 2 నుండి 5 నిమిషాల పాటు చేతులు, కాళ్లు, మెడను నెమ్మదిగా తిప్పుతూ తేలికపాటి సాగతీత వ్యాయామాలు చేయండి. ఖాళీ కడుపుతో కాఫీ తాగడం: తక్షణ శక్తి కోసం చాలామంది నడకకు ముందు కాఫీ తాగుతుంటారు. ఖాళీ కడుపుతో కెఫిన్ తీసుకోవడం వల్ల అసిడిటీ, గుండెల్లో మంట, ఆందోళన వంటి సమస్యలు తలెత్తుతాయి. ఒకవేళ మీకు ఏదైనా తీసుకోవాలనిపిస్తే.. ఒక అరటిపండు లేదా చిన్న అల్పాహారం తీసుకున్న తర్వాతే కాఫీ తాగడం మంచిది. కాలకృత్యాలు వాయిదా: నడకకు వెళ్లే ఉత్సాహంలో కొందరు టాయిలెట్‌కు వెళ్లడాన్ని వాయిదా వేస్తుంటారు. ఇది చాలా ప్రమాదకరమైన అలవాటు. దీనివల్ల కడుపులో అసౌకర్యం కలగడమే కాకుండా, మూత్ర నాళాల ఇన్ఫెక్షన్ వచ్చే అవకాశం ఉంది. ఇంటి నుండి బయలుదేరే ముందే మీ ఉదయం పనులను పూర్తి చేసుకుంటే నడక హాయిగా సాగుతుంది. తప్పుడు పాదరక్షలు దుస్తులు: నడకకు తగిన షూస్ ధరించకపోవడం వల్ల పాదాల నొప్పి, వెన్నునొప్పి రావచ్చు. అలాగే వాతావరణానికి తగినట్లుగా గాలి ఆడే దుస్తులను ఎంచుకోవడం ఉత్తమం.ఆరోగ్యం కోసం చేసే నడక సురక్షితంగా ఉండాలి. పైన పేర్కొన్న చిన్న చిన్న మార్పులు చేసుకోవడం ద్వారా మీరు పూర్తి స్థాయి ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.




## శర్వానంద్ చేతుల మీదుగా ‘కాగితం పడవలు’ టీజర్ లాంచ్.. హార్ట్ టచింగ్ లవ్ స్టోరీ!

టాలీవుడ్ చార్మింగ్ స్టార్ శర్వానంద్ తాజాగా ‘కాగితం పడవలు’ చిత్ర టీజర్‌ను లాంచ్ చేసి చిత్ర యూనిట్‌కు తన శుభాకాంక్షలు తెలియజేశారు. ఎంజీఆర్ తుకారాం దర్శకత్వంలో వర్ధన్, కృష్ణప్రియ జంటగా నటించిన ఈ చిత్రాన్ని ఎస్ఎల్ఎన్ సినీ క్రియేషన్స్, ప్రణధి క్రియేషన్స్ మరియు నవ నారాయణ సినీ క్రియేషన్స్ బ్యానర్లపై కీర్తన నరేష్, టి.ఆర్. ప్రసాద్ రెడ్డి వెంకట్రాజుల, గాయిత్రమ్మ అంజనప్ప అత్యున్నత నిర్మాణ విలువలతో నిర్మించారు. టీజర్ విడుదల సందర్భంగా శర్వానంద్ మాట్లాడుతూ.. ఎలాంటి సినీ నేపథ్యం లేకపోయినా ప్యాషన్‌తో సినిమా తీసిన దర్శకుడు తుకారాంను అభినందించారు. టీజర్ చాలా నిజాయితీగా, ఆసక్తికరంగా ఉందని, హీరో వర్ధన్ తన మొదటి సినిమా అనిపించకుండా అద్భుతంగా నటించాడని ప్రశంసించారు. “ప్రేమ నిప్పులాంటిది.. అది జీవితానికి వెలుగునిచ్చే దీపం అవ్వచ్చు లేదా దహించే కార్చిచ్చు కావచ్చు” అనే డైలాగ్‌తో సాగిన ఈ టీజర్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. హీరో హీరోయిన్ల మధ్య కెమిస్ట్రీ, హార్ట్ టచింగ్ ఎమోషన్స్, %ూ×ూ%. నౌఫల్ రాజా అందించిన నేపథ్య సంగీతం మరియు రుద్రసాయి విజువల్స్ సినిమాపై అంచనాలను పెంచేశాయి. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ ఎం. హిమ బిందు పర్యవేక్షణలో రూపొందిన ఈ చిత్రం త్వరలోనే థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతోంది.

## బిగ్‌బాస్ వల్ల నాగార్జునకి పెద్ద ఫ్యాన్ అయిపోయా : సంజన



“ఓ ఐదేళ్ళ క్రితం నా ప్రమేయం లేకుండా జరిగిన ఓ సంఘటన నా జీవితాన్ని,కెరీర్ ని ఒక కుదుపు కుదిపేసింది. అయితే స్వతహా నేను ఫైటర్ ని. అందుకే ప్రతికూల పరిస్థితులతో నేను పెద్ద పోరాటమే చేశాను. చివరికి విజేతగా నిలిచాను” అంటూ భావోద్వేగానికి లోనయ్యారు బిగ్ బాస్ సీజన్-9లో టాప్ 5 ఫైనలిస్ట్ గా నిలిచిన ప్రముఖ హీరోయిన్ సంజనా గర్లాని. ఒడిదుడుకుల్లో తన వెన్నంటి నిలిచిన తన కుటుంబానికి, శ్రేయోభిలాషులకు, అభిమానులకు ఆమె ఈసందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. బిగ్ బాస్ సీజన్ -9లో టాప్ 5 ఫైనలిస్ట్ గా నిలిచిన సంజన మీడియాతో ప్రత్యేకంగా సమావేశమై, బిగ్ బాస్ అనుభవాలను, అనుభూతులను పంచుకున్నారు. బిగ్ బాస్ నుంచి తాను ఎంతో నేర్చుకున్నానని, ఈ అనుభవంతో తన కెరీర్ లో ఫ్రెష్ ఇన్నింగ్స్ స్టార్ట్ చేయనున్నానని ఆమె తెలిపారు. ముఖ్యంగా జీవితంలో తాను మళ్ళీ గర్వంగా తలెత్తుకుని తిరిగేందుకు కారణంగా నిలిచిన బిగ్ బాస్ కి ఎప్పటికీ ఋణపడి ఉంటానని సంజనా ప్రకటించారు. బిగ్ బాస్ హోస్ట్ అక్కినేని నాగార్జునకు ఈ షోలో పాల్గొన్నాక మరింత పెద్ద ఫ్యాన్ అయిపోయానని ఆమె పేర్కొన్నారు. ఇకపై తెలుగు సినిమాలపై మరింత దృష్టి సారిస్తానని, ఇప్పటికే కొన్ని ఎంక్వైరీస్ వచ్చాయని అన్నారు. రెబల్ స్టార్ ప్రభాస్ “బుజ్జిగాడు మేడ్ ఇన్ చెన్నై”లో త్రిష చెల్లెలిగా నటించిన సంజనా.... ఆ చిత్రంలోని ఓ పాపులర్ డైలాగ్ చెప్పి, అభిమానులను అలరించారు. తనను సపోర్ట్ చేసిన ప్రతి ఒక్కరూ గర్వపడేలా ఇకపై నడుచుకుంటానని సంజనా అన్నారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ‘విజనరీ వౌస్’ కి సంజనా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

## స్టెప్పులతో అదరగొట్టిన చిరు-వెంకీ.. మన శంకరవరప్రసాద్‌గారు సాంగ్ ప్రోమో రిలీజ్

టాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద ఈ సంక్రాంతికి అసలైన పూనకాలు రావడం ఖాయంగా కనిపిస్తోంది. సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో మెగాస్టార్ చిరంజీవి కథానాయకుడిగా నటిస్తున్న చిత్రం ‘మన శంకరవరప్రసాద్ గారు’. ఈ సినిమాలో విక్టరీ వెంకటేష్ ఒక కీలకమైన అతిథి పాత్రలో మెరవనుండటంతో అభిమానుల్లో అంచనాలు ఆకాశాన్ని తాకాయి. ఈ చిత్రం సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా.. తాజాగా సినిమా నుంచి మాస్ అప్‌డేట్‌ను పంచుకుంది చిత్రయూనిట్. ఈ సినిమా నుంచి ‘ఆర్ యూ రెడీ’ అంటూ సాగే పాట ప్రోమోను చిత్రబృందం విడుదల చేసింది. ఈ పాటలో చిరంజీవి తన మార్క్ గ్రేస్‌తో, వెంకటేష్ తనదైన స్టైల్‌తో సందడి చేస్తున్నారు. ఈ సాంగ్ ప్రోమో ప్రస్తుతం సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో ఉంది. అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్న ఈ కంప్లీట్ మాస్ సాంగ్‌ను డిసెంబర్ 30న విడుదల చేయనున్నారు.




## ఇదేంటో ఇలా ఉంది.. స్టీవ్ స్మిత్ విమర్శలు

స్పోర్ట్స్

హ్యాట్రిక్ విజయాలతో జోరు మీదున్న ఆస్ట్రేలియా క్రికెట్ జట్టుకు ఎదురుదెబ్బ తగిలింది. బాక్సింగ్ డే టెస్టులో ఇంగ్లండ్ చేతిలో ఆసీస్‌కు ఓటమి ఎదురైంది. సొంతగడ్డపై ప్రతిష్టాత్మక యాషెస్ సిరీస్‌ను కంగారూలు ఇప్పటికే సొంతం చేసుకున్నారు.

**3-0తో సిరీస్ సొంతం**

పెర్త్, బ్రిస్బేన్, అడిలైడ్ టెస్టుల్లో గెలుపొంది.. ఇంగ్లండ్‌పై మరోసారి ఆధిపత్యం చాటుతూ.. మరో రెండు టెస్టులు మిగిలి ఉండగానే వరుసగా రెండోసారి యాషెస్ సిరీస్ గెలుచుకుంది. తొలి రెండు టెస్టులకు రెగ్యులర్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ దూరం కాగా.. స్టీవ్ స్మిత్ సారథ్యం వహించాడు. మూడో టెస్టుకు కమిన్స్ తిరిగి వచ్చి జట్టుకు గెలుపు అందించగా.. అనారోగ్యం వల్ల స్మిత్ ఈ మ్యాచ్‌కు దూరమయ్యాడు. ఈ క్రమంలో శుక్రవారం మొదలైన నాలుగో టెస్టు నుంచి కమిన్స్ విశ్రాంతి తీసుకోగా.. స్మిత్ తిరిగి పగ్గాలు చేపట్టాడు. అయితే, ఈ మ్యాచ్‌లోనూ ఆది నుంచి ఆధిపత్యం కనబరిచిన ఆసీస్... శనివారం నాటి రెండో రోజు ఆటలో బోల్తా పడింది. ఫలితంగా నాలుగు వికెట్ల తేడాతో ఓడిపోయింది. ఈ క్రమంలో దాదాపు పదిహేనేళ్ల తర్వాత ఆసీస్ గడ్డపై ఇంగ్లండ్ తొలి టెస్టు విజయాన్ని అందుకుంది. ఇదిలా ఉంటే.. మెల్‌బోర్న్ టెస్టు రెండు రోజుల్లోనే ముగిసిపోవడంపై విమర్శలు వస్తున్నాయి. తొలిరోజే ఇరవై వికెట్లు కూలి ఇరుజట్లు ఆలౌట్ అయ్యాయి. రెండో రోజు సైతం పదహారు వికెట్లు పడ్డాయి. ఇక ఈ విషయంపై స్మిత్ స్పందించాడు. ఇంగ్లండ్ చేతిలో ఓటమి అనంతరం మాట్లాడుతూ..



**మా ఓటమికి కారణం అదే**

“కష్టతరమైన మ్యాచ్. తొందరంగా ముగిసిపోయింది. మేము అదనంగా కనీసం 50- 60 పరుగులు చేసి ఉంటే మంచి పోటీ ఉండేది. ఏదేమైనా చివరి వరకు మేము పట్టువీడలేదు.

**ఇదేంటో ఇలా ఉంది**

వికెట్ ముందుగా ఊహించినట్లుగానే ఉంది. అయితే, బంతి పాతబడే కొద్దీ పూర్వపు రూపాన్ని కోల్పోయింది. వాళ్లు బ్యాటింగ్‌కు వచ్చినపుడు కొన్ని ఓవర్లు దూకుడుగానే ఆడారు. ఏదేమైనా ఈ పిచ్ బౌలర్లకు అతిగా సహకరించింది. రెండు రోజుల్లోనే 36 వికెట్లు పడ్డాయంటే.. పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. పచ్చికను కాస్త మెరుగుపరిచి ఉంటే బాగుండేది. అయితే, వికెట్ ఎలా ఉన్నా అందుకు తగ్గట్లుగా మేము ఆడాల్సింది” అని స్మిత్ చెప్పుకొచ్చాడు. పరోక్షంగా పిచ్‌పై విమర్శలు గుప్పించాడు.

ఆసీస్- ఇంగ్లండ్ యాషెస్ బాక్సింగ్ డే టెస్టు సంక్షిప్త స్కోర్లు
ఆస్ట్రేలియా: 152 -132
ఇంగ్లండ్: 110 -178/6
ఫలితం: నాలుగు వికెట్ల తేడాతో ఇంగ్లండ్ గెలుపు

## 14 ఏళ్ల తర్వాత.. ఆసీస్ గడ్డపై గెలిచిన ఇంగ్లండ్.. నాలుగో టెస్టులో 4 వికెట్ల తేడాతో విక్టరీ



మెల్‌బోర్న్: ఆస్ట్రేలియా గడ్డపై ఆ దేశాన్నే ఓడించింది ఇంగ్లండ్. సుమారు 14 ఏళ్ల విరామం తర్వాత ఆసీస్ పిచ్‌పై టెస్టుల్లో ఇంగ్లండ్ జట్టు విజయం సాధించింది. మెల్‌బోర్న్‌లో జరిగిన నాలుగో టెస్టులో ఇంగ్లండ్ నాలుగు వికెట్ల తేడాతో అసాధారణ విజయాన్ని నమోదు చేసింది. కేవలం రెండు రోజుల్లోనే బాక్సింగ్ డే మ్యాచ్ ముగియడం గమనార్హం. ఆసీస్, ఇంగ్లండ్ మధ్య జరిగిన పెర్త్ టెస్టు కూడా రెండు రోజుల్లో ముగిసిన విషయం తెలిసిందే. అయితే పెర్త్ టెస్టులో ఆస్ట్రేలియా విక్టరీ కొట్టగా, ఇవాళ మెల్‌బోర్న్‌లో ఇంగ్లండ్ స్వీట్ విక్టరీ నమోదు చేసింది. %రెండో ఇన్నింగ్స్‌లో 175 రన్స్ టార్గెట్‌తో బరిలోకి దిగిన ఇంగ్లండ్ ఆరు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని అందుకున్నది. వాస్తవానికి ఈ మ్యాచ్ కూడా హోరాహోరీగా సాగింది. ఆస్ట్రేలియా బౌలర్లు ఇంగ్లండ్ బ్యాటర్లను ముప్పుతిప్పలు పెట్టారు. టార్గెట్ చిన్నదే అయినా..ఇంగ్లండ్ క్రికెటర్లు తెగ ఇబ్బందిపడాల్సి వచ్చింది. పేస్ అటాక్‌తో ఆస్ట్రేలియా బౌలర్లు చమటలు పట్టించింది. ఇవాళ రెండో రోజు ఆస్ట్రేలియా తన రెండో ఇన్నింగ్స్‌లో కేవలం 132 రన్స్ కే ఆలౌటైంది. ఇంగ్లండ్ బౌలర్లలో బ్రౌడన్ కార్సే 4, స్టోక్స్ 3, టాంగే రెండు వికెట్లు తీసుకున్నారు. నిజానికి యాషెస్ సిరీస్‌ను ఇప్పటికే ఆస్ట్రేలియా సొంతం చేసుకున్నది. కానీ ప్రస్తుతం ఆధిపత్యాన్ని 3-1కి తగ్గించింది ఇంగ్లండ్. ఆస్ట్రేలియా తన స్వంత గడ్డపై ఓడించేందుకు ఇంగ్లండ్‌కు 15 ఏళ్లు పట్టింది. ఇన్నేళ్లలో ఇంగ్లండ్ 16 టెస్టుల్లో ఓడగా, రెండు మ్యాచ్‌లను డ్రా చేసుకున్నది. రెండు రోజుల్లోనే ముగిసిన పెర్త్ టెస్టులో మొత్తం 847 బంతులు వేయగా, ఇక మెల్‌బోర్న్ టెస్టులో 852 బాల్స్ పడ్డాయి. 2011లో సిడ్నీలో జరిగిన టెస్టులో చివరిసారి ఇంగ్లండ్ విజయం సాధించింది. మెల్‌బోర్న్ పిచ్‌పై విమర్శలు వస్తున్నాయి. తొలి రోజే ఆ పిచ్‌పై 20 వికెట్లు కూలాయి. ఇక రెండో రోజు కూడా 16 వికెట్లు పడ్డాయి. దీంతో పిచ్‌ను మేనేజ్ చేస్తున్న తీరును విమర్శిస్తున్నారు.

## ఆ ఓటమి బాధిస్తోంది.. టీమిండియాపై ప్రతీకారం తీర్చుకుంటాం..!

ప్రపంచకప్ ఏదైనా ఆస్ట్రేలియా ఆధిపత్యం మామూలే. కానీ, పదమూడో సీజన్ వన్డే వరల్డ్‌కప్‌లో మాత్రం భారత జట్టు చేతిలో మాజీ ఛాంపియన్ సెమీస్‌లోనే ఇంటిదారి పట్టింది. రికార్డు స్థాయిలో తమను కప్ గెలవకుండా చేసిన టీమిండియాపై ఆసీస్ జట్టు సభ్యులు కాస్త గుర్రుగానే ఉన్నారు. తాజాగా కంగారూ పేసర్ కిమ్ గార్త్ మాట్లాడుతూ.. సెమీఫైనల్లో ఓటమిని తాము ఇంకా మర్చిపోలేదని అంది. టీమిండియాపై కచ్చితంగా ప్రతీకారం తీర్చుకుంటామని ఆమె అంటోంది. ఆస్ట్రేలియా బ్రాడ్‌కాస్టింగ్ కార్పోరేషన్ పాడ్‌కాస్ట్‌లో శనివారం కిమ్ గార్త్ మాట్లాడింది. ఈ సందర్భంగా వన్డే ప్రపంచకప్ సెమీఫైనల్లో టీమిండియా చేతిలో ఓటమిని ప్రస్తావించింది. వచ్చే ఏడాది స్వదేశంలో జరుగబోయే ద్వైపాక్షిక సిరీస్‌లో భారత్‌ను ఓడించి దెబ్బకు దెబ్బ తీస్తామని ధీమాగా చెప్పిందీ స్పీడ్‌స్టర్. ‘పదమూడో సీజన్ వన్డే వరల్డ్‌కప్ సెమీఫైనల్లో ఓటమి మమ్మల్ని ఇంకా బాధిస్తోంది. భారత్ మెరుగైన జట్టే. ఇండియాలో ఆడిన ప్రతి మ్యాచ్ గొప్పగా అనిపిస్తుంది. అయినా సరే



పరాజయాన్ని ఇప్పటికీ మేము జీర్ణించుకోలేకపోతున్నాం. ఆ ఓటమికి బదులు తీర్చుకుంటాం. రెండు నెలల్లో టీ20, వన్డే సిరీస్, టెస్టు మ్యాచ్ కోసం టీమిండియా మా దేశానికి వస్తుంది. అప్పుడు ఓడించి ప్రతీకారం తీర్చుకుంటాం’ అని గార్త్ పేర్కొంది. సెమీఫైనల్లో గార్త్ 7 ఓవర్లలో 46 పరుగులిచ్చి 2 వికెట్లు తీసింది. 2026లో మూడు ఫార్మాట్ల సిరీస్ కోసం భారత జట్టు ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లనుంది. ఫిబ్రవరి- మార్చిలో ఆతిథ్య జట్టుతో టీమిండియా మూడు టీ20లు, మూడు వన్డేలు, ఒక టెస్టు మ్యాచ్ ఆడనుంది. డీవై పాటిల్ మైదానం వేదికగా జరిగిన సెమీఫైనల్లో ఫొబె లిచ్‌ఫీల్డ్ (119) సెంచరీతో మెరవగా ఆస్ట్రేలియా 338 పరుగులు చేసింది. అనంతరం భారీ ఛేదనలో టీమిండియాకు షాకిస్తూ ఆరంభంలోనే ఓపెనర్లు షఫాలీ వర్మ, స్మృతి మంధానలను ఔట్ చేసింది కిమ్ గార్త్. దాంతో.. భారత్ ఒత్తిడిలో పడినా జెమీమా రోడ్రిగ్స్ (127 నాటౌట్) చిరస్మరణీయ శతకంతో ఆసీస్ ఆశలపై నీళ్లు చల్లింది. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్(89)తో కీలక భాగస్వామ్యం.. ఆపై రీచా ఘోష్(26) మెరుపులతో ఫైనల్ చేరింది భారత్. టైటిల్ పోరులో దక్షిణాఫ్రికాను 52 పరుగుల తేడాతో చిత్తుచేసిన విమెన్ ఇన్ బ్లూ తొలిసారి విశ్వవిజేతగా అవతరించింది.

PRINTED AND PUBLISHED BY PANUTULA PRIYANKA, ON BEHALF OF PANUTULA PRIYANKA, PRINTED AT M/S.PARAHUSHAR PRINTING PUBLICATION, 1-4-36, SRINAGAR COLONY, MAHABUBABAD, WARANGAL TELANGANA -506101.AND PUBLISHED AT #H.NO.12-155, RAVINDER REDDY COMPLEX, NEAR HANUMANTEMPLE, IDA BOLLARAM MUNICIPALITY, JINNARAM MANDAL, SANGAREDDY DIST - 502325, TELANGANA STATE. EDITOR: PANUTULA PRIYANKA. RNI NO: TGTEL/25/A1872, Email: mathrubhoomiceo@gmail.com, Phone: 9182698313.